# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 1, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు ఆఫ్‌లైన్‌లో స్వీకరించాలి




16లో.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు అగ్రనేత

# ఎన్‌కౌంటర్..



ఎన్‌కౌంటర్‌లో..
మావోయిస్టు మహిళ
అగ్రనేత, ఎస్‌జెడ్‌సి
సభ్యురాలు రేణుక మృతి..

35ఏళ్ల ప్రస్థానం..
నేల రాలింది..



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: చత్తీస ఘడ్ రాష్ట్రంలోని వందలాది కిలోమీటర్ల విసీర్ణంలో విస్తరించి ఉన్న దండకారణ్యంలో మావోయిస్టులకు చెక్కు చెదరని కంచుకోటగా ఉన్న అడవిలోని స్థావరాలు ఒక్కొక్కటిగా నేలకూలిపోతున్నాయి. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు, అందులో పదుల సంఖ్యలో కేంద్ర, రాష్ట్ర నాయకులు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. కేంద్ర ప్రభుత్వం అనుకున్న లక్ష్యం దిశగానే, అపరేషన్ కగార్‌లో భాగంగా అన్నల ఏరివేత కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది. ఈ కోవలోనే గడిచిన **90** రోజుల కాలంలోనే **110**మంది మావోయిస్టులు మృతి చెందగా, వందమందికి పైగా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. సోమవారం చత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని దంతెవాడ, బీజాపూర్ సరిహద్దుల్లో బహిరంగార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దండకారణ్యంలో పోలీస భద్రత బలగాలు, డిఆర్జి, బస్తర్ ఫైటర్స్, సిఆర్‌పిఎఫ్, స్పెషల్ పోలీస్ బలగాలకు, మావోయిస్టులకు మధ్య సోమవారం తెల్లవారుజామున జరిగిన ఎదురుకాల్పుల్లో ఇరుపక్షాల మధ్య సుమారు మూడు గంటల పాటు బీకర ఎదురుకాల్పులు జరిగినట్లు దంతెవాడ ఎస్పి గౌరవ్‌రాయ్ విలేకరులకు వెల్లడించారు.



2లో..

## ఉస్మానియా యూనివర్సిటీలో..
## ప్రభుత్వం విధించిన నిర్బంధ అంక్షలను
# వెంటనే ఎత్తివేయాలి..

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ కమిటీ అధికార ప్రతినిధి జగన్..


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: రాష్ట్ర రాజదాని హైద్రాబాద్ నడిబొడ్డున ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం విధించిన నిర్బంధ అంక్షలను వెంటనే ఎత్తివేయాలని, ప్రజావ్యతిరేక, దళారి నిరంకుశ బూర్జ్వ (కార్పోరేట్) నిసేధ అంక్షలు ఎత్తివేసే వరకు విద్యార్థులంతా ఐక్యంగా పోరాడాలంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ విలేకరులకు పంపిన సుదీర్ఘ లేఖలో పిలుపునిచ్చారు. కాం గ్రెస్ ప్రభుత్వం మార్చి 13వ తేదిన ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు, ధర్నాలు నిరసనలు చేపట్టరాదని, ఉత్తర్వులు జారీ చేయడం ప్రజాస్వామ్య పద్దతులకు విరుద్దమని, ఈ ఉత్తర్వులకు విరుద్దంగా వ్యవహరించిన వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేయడం అప్రజాస్వామికమని మావోయిస్టు నేత జగన్ తీవ్రంగా దుయ్యబట్టారు.

2లో..

16లో..



## వేములవాడలో ఘనంగా
# రంజాన్ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త. ముస్లింల పవిత్రమైన పండగ రంజాన్ వేడుకలు వేములవాడ పట్టణంలో సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని బైపాస్ రోడ్డు వద్ద ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మొహమ్మదియా మసీద్ ఇమామ్ మౌలానా సద్దాం రంజాన్ సందేశాన్ని జనాలకు వినిపించి, అందులోని మంచి విషయాలను వెల్లడించారు. ప్రతి వ్యక్తి దాన గునం కలిగి ఉండాలని, తనకున్న దాంట్లో దానం చేయడమే గొప్ప లక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు.

2లో..



## కమిషనర్ ఖతర్నాక్
# హుకుం

టాక్స్ కలెక్షన్ లో
ఎవరిని
విడిచిపెట్టలేదు
10 కోట్ల మొండి
బకాయిలు
వసూలు
75 శాతం
పన్నులు
కట్టించారు



కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ కార్యాలయమైన, ప్రైవేట్ ప్రాపర్టీ అయిన ఎవరిని వదిలేది లేదు...అందరికీ రూల్ ఒక్కటే...చట్టం అందరికీ సమానమే..పెండింగ్ బకాయిల కలెక్షన్ లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహేత్ బాజ్ పాయ్ ఖతర్నాక్ హుకుం జారీచేశారు... గడిచిన **30** రోజుల్లో పెండింగ్ పన్నుల కలెక్షన్ కోసం మున్సిపల్ అధికారులు,సిబ్బందిని అప్రమత్తం చేశారు.

# చత్తీస్‌గడ్‌లో మావోయిస్టు అగ్రనేత ఎన్‌కౌంటర్..

మొదటి పేజీ తరువాయి..

కాల్పులు ఆగిన అనంతరం ఆ ప్రాంతాన్ని శోధించగా మావోయిస్టు అగ్రనేత, దండకారణ్య స్పెషల్ జోన్ కమిటి సభ్యురాలు గుమ్మడివెల్లి రేణుక అలియాస్ చైతు, అలియాస్ సరస్వతి (కేం ద్ర కమిటి సభ్యుడు శాకమూరి అప్పారావు సతీమణి) మృతి చెందినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. మృతి చెందిన మావోయిస్టు నేత ప్రస్తుతం ఆమె దండకారణ్యం స్పెషల్ జోన్ ప్రెస్ టీమ్ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు అగ్రనేత, మృతురాలు రేణుక వరంగల్ జిల్లా జనగామ సమీపాన ఉన్న కడవెండి గ్రామానికి చెందిన మహిళగా పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలంలో ఒక మిషన్ గన్‌తో పాటు రైఫిల్, పార్టీ సాహిత్యం, మందుగుండు సామాగ్రి, వందల సంఖ్యలో బులెట్లు, ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రి స్వాదీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రేణుక గత 35 సంవత్సరాల క్రితం 1996లో పార్టీలోకి వెల్లినట్లు తెలిసింది. 2003లో డివిసిఎంగా పార్టీలో బాధ్యతలు చేపట్టి, 2006లో సౌత్ బస్తర్ ప్రాంతంలో సిపిఎం గుల్లా దాదా అలియాస్ ఆనంద్‌తో కలిసి పనిచేసినట్లు తెలిసింది. 2013లో మాడ్ ప్రాంతానికి వచ్చి ఎస్‌జెడ్‌సి రామన్నతో కలిసి పనిచేసారు. 2020లో కరోనా వ్యాధి పోకి రామన్న మరణించిన తర్వాత దండకారణ్యంలో సెంట్రల్ రీజనల్ బ్యూరో (సిఆర్‌బి)గా పనిచేసినట్లు తెలిసింది. నక్సల్స్ సంస్థ తరుపున పత్రికల తరుపున ప్రకటనలు జారీ చేయడం, ప్రభాత్ మహిళా మార్గం, అవిమి జంగ్ పిపుల్స్ మార్చ్ లాంటి పత్రికలు ముద్రించేదని తెలిసింది. అప్పటి రాడికల్ స్టూడెంట్ యూనియన్ (పిపుల్స్ వార్) గ్రూప్‌లో దళసభ్యురాలిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, పలు హోదాలలో పనచేసి, ప్రస్తుతం దండకారణ్యంలో అగ్రనేతగా పనిచేస్తుందని ఎస్పి గౌరవ్‌రాయ్ వెల్లడించారు. దండకారణ్యంలో (మీడియా, ప్రెస్‌లో) కీలకబాధ్యతలు నిర్వర్తిస్తూ, తన రచనల ద్వారా మావోయిస్టుల ఉద్యమ తీరును ప్రచారం చేసేదని, ఆమె న్యాయశాస్త్రంలో పట్టభద్రురాలని న్యాయవిద్య పూర్తిచేసిందని, అప్పటి ఉమ్మడి రాష్ట్రం తిరుపతిలో న్యాయ విద్యను ప్రాక్టిస్ చేస్తూ, మహిళ సంఘంలో కీలకంగా పనిచేసిందన్నారు. కడవెండి గ్రామంలో మృతురాలు రేణుక తండ్రి సోమయ్య ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేసి, పదవి విరమణ చెందినట్లు, మృతురాలికి ఇద్దరు సొదరులు ఉన్నట్లు తెలిసింది. మృతురాలు రేణుక 2005లో సెంట్రల్ కమిటీ సభ్యుడు శకమూరి అప్పారావు, అలియాస్ రవితో పార్టీలోనే వివాహం చేసుకున్నట్లు తెలిసింది. 2010లో అప్పారావు నల్లమల అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. రేణుక అలియాస్ చైతు మృతి చెందిందన్న వార్త కడివెండి గ్రామంలో విషాదఛాయలు నింపింది. మృతదేహాన్ని తీసుకువచ్చుకోవడానికి కుటుంబీకలకు సమాచారం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు. 35సంవత్సరాల రేణుక మావోయిస్టు పార్టీలోని ప్రస్థానం అడివిలోనే నేలరాలింది.

# మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్

నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త

పట్టణంలోని ద్వారకపేటలో గల మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ సత్యశారద సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పది పరీక్షలు బాగా రాసి పాస్ అవ్వాలని సూచించారు. పదవ తగతి పాస్ అయ్యాక విద్యార్థులు ఏ కోర్సు తీసుకుంటారు అనే దానిపై విద్యార్థులతో సంభాషించారు. పదవ తరగతి అనేది విద్యార్థిని విద్యార్థులకు బంగారు భవిష్యత్‌కి టర్నింగ్ పాయింట్ అని వారన్నారు. అనంతరం కిచెన్ స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేశారు. స్టోర్స్ రూమ్ కిచెన్‌ను అస్తవ్యస్తంగా అపరిశుభ్రంగా ఉండటాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నిత్యం శుభ్రంగా ఉండేలా చూడాలని హాస్టల్ వార్డెను ఆదేశించారు. ఈ సందర్భనలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఎమార్వో రాజేష్ తదితరులు వారి వెంట తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వశాఖలో ఉద్యోగాలు పొందిన ఉద్యోగస్తులకు ఘనసన్మానం

## -గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు తీర్మాణం

గార్ల, మార్చి31 ప్రభాతవార్త:

మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో కేంద్ర, రాష్ట్ర వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు పొందిన ఉద్యోగస్తులకు సోమవారం గ్రామస్తులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సన్మానకార్యక్రమం ఏర్పాటు చేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతు గ్రామం నుండి పలు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారు బీద, మధ్యతరగతికి చెందిన వారే కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి గ్రామానికి మంచి పేరును తీసుకవచ్చారని, గ్రామంలోని యువత కూడ వారిని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత భవిష్యత్ కోసం కృషి చేసి కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు పేరుప్రఖ్యాతులు తీసుక రావాలని సూచించారు. గ్రామంలోని పేద, మధ్యతరగతికి చెంది దళిత, గిరిజన సామాజిక వర్గానికి చెంది పట్టుదలతో ప్రభుత్వ వివిధ శాఖలలో ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. గ్రామంలో విద్యార్థులు, పోటిపరీక్షలకు తర్ఫీదు పొందుతున్న యువత కోసం గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని అందుకు తీర్మానం చేశారు. ఏర్పాటు చేసే గ్రాంథాలయంలో పోటిపరీక్షలకు ఉపయోగపడే సంబంధిత పుస్తకాలు, దినపత్రికలు, వివిధ రకాల పుస్తకాలు ఏర్పాటు చేయాలని, అందుకు గ్రామంలోని ఉద్యోగులు, దాతలు, యువకులు మహిళలు, పెద్దలు, సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు వి.రాములు, లలితమ్మ, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, నరసింహ, మల్లేషం, తులశ్య, కొండయ్య, వీరన్న, వెంకన్న, నాగమణి, యువకులు కొండయ్య, రవి, నవీన్, శ్రీను, అనిల్, మహేందర్, సురేష్, భిక్షపతి, రాంబాబు, నరేష్, తదితరులున్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో..

## ప్రభుత్వం విధించిన నిర్బంద

# అంక్షలను వెంటనే ఎత్తివేయాలి..

మొదటి పేజీ తరువాయి..

యూనివర్సిటీలో అభ్యుదయ, విప్లవ చైతన్యం కల్గిన విద్యార్థుల పోరాటాలను అనిచివేయడానికి విద్యార్థుల ఆందోళనలను, దర్నాలను, ప్రభుత్వం నిషేదించిందని ఆయన అరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆ చర్యలు రాజ్యాంగ విరుద్దమని, అప్రజాస్వామికమని, ఇలాంటి నిరంకుశత్వ చర్యలు దేశ భవిష్యత్తును నాశనం చేస్తాయని మావోయిస్టు రాష్ట్ర నేత జగన్ తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రభుత్వం కేవలం కార్పోరేట్ల (దళారి నిరంకుశ) బూర్జ్వా వర్గాలకు ప్రభుత్వ విద్యను ప్రైవేటికరణ చేయడానికి కుట్రలు పొందుతున్నదని, యూనివర్సిటీ భూములను కార్పోరేట్లకు అప్పజెప్పడానికి (అమ్మకానికి) పథకాన్ని రూపొందించిందని అందులో భాగంగానే యూనివర్సిటీలో ఘోరమైన నిరంకుశ పాలన కొనసాగుతుందని, జగన్‌తన లేఖలో ఆరోపించారు. 32వ రాజ్యాంగాగా చట్టసవరణ ద్వారా చట్టబద్దత కల్పించిన సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూములను రాజ్యాంగం కల్పించిన చట్ట భద్రతను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా 400 ఎకరాల భూమిని నేడు అంగట్లో అమ్మకానికి పెడుతున్నారని మావోయిస్టు నేత జగన్ లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారి గొంతులను ప్రభుత్వం నొక్కేస్తున్నారని, నియంతృత్వ విధానాలను అమలు చేస్తూ, రాష్ట్రంలో కనీస పౌర స్వేచ్ఛను ప్రజాస్వామ్యాన్ని ధ్వసం చేస్తున్నారని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో దుయ్యబట్టారు. నేటి పాలకుల విధానాల వల్ల గతంలో కంటే ప్రజాస్వామ్యం మరింత ప్రమాదంలో పడిందని జగన్

పేర్కొన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు నాటి నిజాం ప్రభుత్వం మొదలు, నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వరకు వ్యతిరేకిస్తూ, ఇప్పటికి విద్యార్థులు ఇంక పోరాడుతున్నారని అన్నారు. దేశ రాజకీయాలలో ముఖ్యంగా తెలంగాణ సామాజిక రాజకీయ, ఆర్థిక పోరాటాలలో క్రీయశీలకంగా పాల్గొన్నారు. కేవలం విద్యార్థులు వారి సమస్యలకు పరిమితం కాలేదు. రాష్ట్ర ప్రజల మౌళిక సమస్యల పరిష్కారానికి అనేక మంది త్యాగాలు చేసారని, నేడు చాలా మంది అనుభవిస్తున్న సామాజిక, రాజకీయ ఆర్థిక ఫలితాలన్ని, విద్యార్థులు చేసిన విరోచిత పోరాటాల ఫలితమేనన్న నగ్న సత్యమేనన్న, నేడు దోపిడి పాలక వర్గాలు మాత్రం దళారి నిరంకుశ బూర్జ్వా వర్గాల ప్రయోజనాలను పరిరక్షించడం కోసం తమ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వాలు పెట్టుకున్నాయిని, అందులో భాగంగానే నేడు యూనివర్సిటీలో కొనసాగుతున్న ప్రజా ఉద్యమాలపై అనిచివేత ఆంక్షలు విధించాయని జగన్ లేఖలో పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉస్మానియా వర్సిటీలో విధించిన నిర్బంధ ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. ప్రజావ్యతిరేక దళారి నిరంకుశ భూర్జ్వ ( కార్పోరేట్ ) అనుకూల నిషేద అంక్షలను ఎత్తివేసేవరకు విద్యార్థులంత ఐక్యంగా ఉద్యమించాలని మావోయిస్టు అగ్రనేత జగన్ తన లేఖలో పిలుపునిచ్చారు.

# కమిషనర్ ఖతర్నాక్ హుకుం



మొదటి పేజీ తరువాయి..

బకాయిలు ఇలా: 20232024 ఆర్థిక సంవత్సరం 36 కోట్ల రూపాయల పైచిలుకు పైగా పన్నులు మున్సిపల్ కార్పొరేషన్. వసూలు చేసింది.. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక లక్ష పైచిలుకు పైగా అసెస్మెంట్స్ (విలీన గ్రామాలు, మున్సిపాలిటీ తో కలిపి) ఉన్నాయి.గత ఆర్థిక సంవత్సరం 20242025 మొత్తం డిమాండ్ 52 కోట్ల 65 లక్షల రూపాయల పైచిలుకు పైగా ఉంది..

అందులో 31 మార్చి రాత్రి 9 గంటల వరకు 39 కోట్ల 27 పైచిలుకు పైగా ట్యాక్స్ కలెక్షన్ అయినట్లు అధికారిక గణాంకాలు తెలియజేస్తున్నాయి.75 శాతం పన్నులు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వసూలు చేశారు.అందులో మొండి బకాయిలు 17 కోట్లు ఉండగా 10 కోట్లు పన్నులు వసూలు కాగా 7 కోట్ల పన్నులు పెండింగ్ లో ఉన్నట్లు సమాచారం ..సోమవారం రాత్రి 12 గంటల వరకు పన్నుల వసూలు మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు.ఒక్క సోమవారం దాదాపు రెండు కోట్ల రూపాయలు పన్నులు అధికారులు కట్టించారు..మార్చి 25 నుంచి 31 వరకు పన్నుపై వేసిన వడ్డీలో 90 శాతం రాయితీ కల్పించినప్పటికి కొంతమంది కట్టలేదని వారికి మళ్ళీ నోటీసులు ఇవ్వడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు .

### పన్నులు చెల్లించకపోతే సీజ్:

గత 30 రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పన్నులు సకాలంలో చెల్లించని వారిపై కమిషనర్ ఉక్కు పాదం మోపారనే చెప్పుకోవచ్చు..గతంలో ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పన్నులు చెల్లించకపోతే ముందస్తుగా నోటీసులు ఇస్తూ స్పందించకుంటే తాళాలు వేస్తూ, సీజ్ చేస్తుండటం చర్చనీయాంశమైంది..అందులో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్స్,క్లబ్ పరిధిలో 36 అసెస్మెంట్ లో 87 లక్షలు పెండింగ్ ఉండగా వాటిని కూడా సీజ్ చేశారు..వెంకటసాయి థియేటర్ 19 లక్షలు పెండింగ్ బకాయి ఉంటే సీజ్ చేశారు.ఇలా చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న మొండి బకాయిలు వసూలు చేసేందుకు 150 మంది మున్సిపల్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేశారు.

### ఎవరిని వదలని కమిషనర్:

గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న మొండి బకాయిలు అందులో ఇంటి పన్నులు,కార్యాలయ పనులను,ఇతర పన్నులను కట్టించడంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సరికొత్త అధ్యాయం లిఖించారు అనే చెప్పవచ్చు..పన్ను కట్టని వాళ్ళు ఎవరైనా, అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాలు అయిన, ప్రైవేట్ ప్రాపర్టీ అయిన ట్యాక్స్ కట్టకుంటే ఎవరిని వదిలేదు అనే తరహాలో కమిషనర్ వ్యవహరించి విజయం సాధించారు..బకాయిలు ఉంటే తానే స్వయంగా వెళ్లి నోటీస్ లు ఇస్తూ స్పందించకుంటే తాళాలు వేస్తూ మొండి బకాయి దారుల్లో వణుకు పుట్టించారు... పన్నులు ఎవరైనా కట్టాల్సిందే అనే విధంగా హుకుం జరిచేస్తూ,గత 30రోజులుగా క్షేత్ర స్థాయిలో మున్సిపల్ సిబ్బందిని సైతం పనిచేసేలా చేశారు..జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ (720 అసెస్మెంట్)కార్యాలయాలకు నోటీసులు ఇచ్చి మరీ వారి దగ్గర నుంచి పెండింగ్ పన్నులు కట్టించారు.ఇలా చెప్పుకుంటూ పోతే పెండింగ్ పనులు వసూలు చేయడంలో అధికారులు కీలకపాత్ర పోషించారనే తెలుస్తోంది...

**నగర అభివృద్ధికి సహకరించాలి :**
**చాహత్ బాజ్ పాయ్,**
**కమిషనర్,కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్.....**



20242025 ఆర్థిక సంవత్సరం పెండింగ్ ట్యాక్స్ కలెక్షన్ లో ఎవరిని విడిచిపెట్టలేదు..సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి ప్రజలు సహకరించాలి.పన్నుల వసూలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.20252026 ఆర్థిక సంవత్సరం మంగళవారం నుంచి మొదలవుతుంది..అందులో భాగంగా ఏప్రిల్ నెలలో ఎర్లి బర్డ్ స్కీమ్ ద్వారా 5శాతం పన్ను రాయితీ ఉంటుంది.. ఈ ఆర్థిక సంవత్సరం 15వ ఆర్థిక సంఘం నిధులు రావడానికి అవసరమైన పన్నులు వసూలు చేశాము.13 కోట్ల బకాయిలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయి..

## పదవీ విరమణ పొందిన సీనియర్ పిఓ

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహించిన సీనియర్ పిఓ బంగారు సారంగపాణి సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఆయనకు పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం డి.లలిత్ కుమార్ హాజరై శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని, పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ డివి.రావు, సిఎంఓఐ ప్రతినిధి క్రాంతి, ఎఐటియుసి ప్రతినిధి రాజు, పర్సనల్ మెనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ హనుమంత రావు, శ్రవణ్, ఇతర అధికారులు కుమార స్వామి, ధనలక్షి ్మ బాయి, సాయి ప్రసాద్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఔదార్యం

### -గాయపడ్డ మహిళను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించిన పోలీసులు

చందుర్తి, మార్చి 31: ప్రభాతవార్త:



ప్రమాదంలో గాయపడ్డ ఓ మహిళను 108 లో హాస్పిటల్ కి తరలించి ఔధర్యం చాటారు చందుర్తి పోలీసులు. ఆదివారం అర్ధరాత్రి విధి నిర్వహణలో భాగంగా వేములవాడ నుండి చందుర్తి మండల కేంద్రానికి వెళ్తున్న సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై అంజయ్య, మర్రిగడ్డ బస్టాండ్ ప్రాంతంలో ప్రమాదంలో గాయపడ్డ మహిళను చూసి 108 అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించి ఔదార్యాన్ని చాటారు. ఖాకీలు అంటే కాటిన్యమే కాదు కారుణ్యం కూడా ఉంటుందని మానవత్వం చాటిన సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై అంజయ్య లను మండల ప్రజలు అభినందించారు.

## డీమార్ట్ ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం

జగిత్యాల టౌన్ ప్రబత వార్త:

జగిత్యాల–నిజామాబాద్ రోడ్‌పై డీమార్ట్ ఎదురుగా సోమవారం ఘోర రోడ్డు జరిగింది. వివరాల లో కి వెళ్తే జగిత్యాల నిజామాబాద్ రోడ్ పై ఒక కారు అధిక స్పీడ్ తో వెళ్ళి విద్యుత్ స్తంభానికి ఢీకొని మొత్తం నుజ్జు నుజ్జు అయింది. ఈ ప్రమాదంలో రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి .ఈ ప్రమాదం జరగడంతో సంబంధిత ప్రాంతంలో ట్రాఫిక్ అడ్డంకి ఏర్పడింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మరియు ఇతర రక్షణ అధికారుల ఎక్కడికి చేరుకొని ట్రాఫిక్ సరిచేశారు .

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసి కండక్టర్

నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త



నర్సంపేట హనుమకొండ డ్యూటి చేస్తున్న ఓరుగంటి కొమ్మాలు అనే కండక్టర్ ఓ వ్యక్తి నర్సంపేటలో ఎక్కి వరంగల్‌లో దిగి వెళ్లిపోగా ఈ క్రమంలో ప్రయాణికుడు కొయ్యల ప్రవీణ్ 20వేల మొబైల్‌ను మరిచి పోయాడు. ఇది గమణించిన కండక్టర్ కొమ్మాలు డ్రైవర్ జిఎస్ పాణి నిజాయితీగా సదరు వ్యక్తికి అందజేశారు. ఈ సందర్భంగా కండక్టర్, డ్రైవర్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ కంట్రోలర్ శ్రీనివాస్, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వ్యాల్ల హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

### -పారిశ్రామిక ప్రాంతంలో సేవ కార్యక్రమాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:





వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫౌండేషన్ సభ్యులు రక్తదానం చేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రామగుండంలోని తబిత ఆశ్రమంలో, స్థానిక 5 ఇంక్లైన్ లోని అమ్మపరివార్ ఆశ్రమంలో అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కీర్తిశేషులు అబ్బోజు రాంబాబు కుమారునికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కాలేజీ ఫీజు రూ.30 వేలను, ఫౌండేషన్ ఆధ్వర్యంలో అబ్బోజు శ్రీరామ్ కి వ్యాల హరీష్ రెడ్డి తల్లిదండ్రులు వాళ్ళ అనసూయ రాంరెడ్డి చేతుల మీదుగా అందించారు. అలాగే స్థానిక తిలక్ నగర్ కు చెందిన క్యాన్సర్ పేషెంట్ కి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.70 వేలను అందించారు. అంతే కాకుండా స్థానిక 2వ డివిజన్ పరిధిలో నివాసముండే మానసిక పరిస్థితి సరిగా లేని యువకుని కుటుంబానికి 50 కిలోల బియ్యంతోపాటు నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు, పలు డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి మండలంలోని నరసయ్య పల్లె గ్రామ స్టేజి సమీపాన , జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తుమ్మెనాల గ్రామానికి చెందిన ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఉన్నాయి . తుమ్మెనాల గ్రామానికి చెందిన తొందుర్తి రాజేందర్ 25 అనే యువకుడు రాత్రి వేళలో ధర్మపురి నుండి తన గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా , ధర్మపురి నుండి జగిత్యాల వైపు వెళ్తున్న ఓ కారు రాజేందర్ బైక్ ను వెనుక వైపు నుండి ఢీకొట్టడంతో తను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఓ భార్య కుమారుడు ఉండగా, కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. పోలీసులు సంఘటన స్థలం వద్దకు వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన మ్యాడగోని మొగిలయ్య అనే గీత కార్మికుడు సోమవారం ప్రమాదవశాత్తూ తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. బాధితుడు వృత్తి లో భాగంగా తాటి వనములో తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ క్రింద పడి పోవడంతో గమనించిన తోటి కార్మికులు గాయాల పాలైన వ్యక్తి చికిత్స నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా సర్వాయి పాపన్న గీత పారిశ్రామిక సంఘం వీణవంక మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య మొగిళి కి ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశాడు.




## యువకుడిని కత్తితో పొడిచిన వ్యక్తిపై కేసు నమోదు

చిగురుమామిడి, ప్రభాతావార్త:

చిగురుమామిడి మండలం లోని గునుకులపల్లి గ్రామం లో సోమవారం రోజు ఉదయం 9 గంటల సమయంలో గ్రామ శివారులో బరిగెల శ్రీనివాస్ అను యువకుడు తన వ్యవసాయ భూమి వద్ద పని చేస్తూ ఉండగా పాత కక్షలు మనసులో పెట్టుకున్న గునుకుల హరికృష్ణ రెడ్డి అనే వ్యక్తి కత్తితో దాడి చేసినట్టుగా బాధితుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. కత్తి దాడిలో తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు హరికృష్ణ రెడ్డి పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కత్తి గాటు డొక్కలో పక్కకు దూసుకుపోవడం తో ప్రాణాప్రాయం తప్పినట్లు బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపారు.

## ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి జారిపడి కలుగీత కార్మికుడు మృతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం తక్కల్ల పల్లి కి చెందిన దాసరి లచ్చయ్య తండ్రి పేరు లింగయ్య 54 సంవత్సరాలు గౌడ్స్ కులస్తుడు సోమవారం ఉదయం తన కులవృత్తిలో భాగంగా తక్కల్ల పల్లి గ్రామ శివారులోని ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారి కిందపడి చనిపోయాడు మృతుడి యొక్క భార్య దాసరి మల్లమ్మ పిర్యాదు చేయడంతో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

### -ఒకరి పరిస్థితి విషమం

చందుర్తి మార్చి 31 ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి, మండల కేంద్రానికి చెందిన చింతపల్లి వెంకటేశం ద్విచక్ర వాహనంపై వేములవాడకు వెళుతుండగా హార్వెస్టర్ పక్కనుండి వెళ్తుండగా వెనుక నుండి నుండి వస్తున్న కారు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న చింతపల్లి సరోజన (68) అనే మహిళ తలకు తీవ్ర గాయాలయ్యాయి, వాహనం నడుపుతున్న వెంకటేశం వాహనంపై ఉన్న చింతపల్లి నిత్య (10) స్వల్ప గాయాలు అయ్యాయి, తీవ్రంగా గాయపడ్డ సరోజనను మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆస్పత్రికి అంబులెన్స్ లో తరలించారు, ఈ సంఘటనపై చందుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బొలెరో,కారు ఢీకొన్ని డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

### - మూడు గొర్రెలు మృతి

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన జాతీయ రహదారి అయిన శంషాబాద్ సమీపంలో సోమ వారం రాత్రి బొలోరో, కారు ఢీకొన్న సంఘటనలో కారు డ్రైవర్ సిద్ధిక్ తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. అదిలాబాద్ నుండి బొలెరో వాహనంలో గొర్లను తీసుకొని వరంగల్ వైపుగా వెళ్తుండగా కేంద్రంలోని శంషాబాద్ సమీపంలో కారు బొలెరో ఢీకొనడంతో కారు డ్రైవర్ ఓదెల మండలం కనపర్తి గ్రామానికి చెందిన సిద్విక్ కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించారు. మూడు గొర్రెలు మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలం చేరుకున్న పోలీసులు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సిఐ లక్షీ ్మనారాయణ తెలిపారు.

# సమతా సైనిక్ ధళ్ శిక్షణ తరగతులు విజయవంతం చేయండి

## ఎస్ఎస్డి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్

**మేడిపల్లి, ప్రభాత వార్త** ఏప్రిల్ 6వ తేదిన మేడిపల్లి మండలకేంద్రంలో ని పి ఎన్ ఆర్ గార్డెన్ లో నిర్వహించే సమతా సైనిక్ ధళ్ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సమతా సైనిక్ ధళ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం మేడిపల్లి మండల కేంద్రము లో మేడిపల్లి మండల మాల మహానాడు నాయకులతో సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో ని యువతీ, యువకులకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై, భారత రాజ్యాంగం చట్టాలపై అవగాహన కల్పిస్తూ యువకులలో క్రమశిక్షణ, దేశభక్తి,దేహ దారుడ్య శిక్షణ , అలాగే యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా దేశ రక్షణకు ఉపయోగపడేటట్లు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మేడిపల్లి ఉమ్మడి మండలాల యువతీ యువకులు సమతా సైనిక్ ధళ్ శిక్షణ అవగాహన సదస్సు లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఎస్ ఎస్ డి జగిత్యాల జిల్లా కార్యదర్శి మెట్టు దాస్,మాల మహానాడు మండల అధ్యక్షుడు కొంద్ర గంగాధర్, మండల కార్యదర్శి దామెర రాజయ్య,నాయకులు పుట్ట నర్సయ్య,నీరటి రత్నం, నరేష్,రాజేష్, లక్ష్మి నారాయణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రంజాన్ వేడుకలు

కోరుట్ల ప్రభాతవార్త



రంజాన్ పండుగను పురస్కరించుకొని వేములవాడ రోడ్డులో గల ఈద్గా మసీద్ లో మత పెద్దల ఆధ్వర్యంలో ముస్లింలు వేలాదిగా సామూహిక ప్రార్ధనలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు అలాయి బలాయి చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపి రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు పవిత్రతను నింపి సత్ప్రవర్తన మెలిగే విధంగా దైవచింతనతో పాటు ఎదురు వారి పట్ల దయాగుణం వస్తుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కృష్ణారావులు ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ధనిక, భేద తారతమ్యం లేకుండా సత్ప్రదాయాలతో సద్భావనతో ఆలింగన చేసుకున్నారు. ముస్లింలు అల్లా ఆశీస్సులు అనుగ్రహం పొంది





సుఖశాంతులతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గాలో నల్లబ్యాడ్జీలతో ముస్లింల నిరసన

...ప్రత్యేక ప్రార్ధనలు



**చింతపల్లి,31మార్చి,ప్రభాతవార్త:** వక్ఫ్‌బోర్డు చట్ట సవరణబిల్లుకు వ్యతిరేకంగా చింతపల్లి మండల కేంద్రంలోని ముస్లిం పర్సనల్ లా బోర్డు నేతృత్వంలో సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గావద్ద ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా ,మౌనంగా నిరసనలు తెలిపారు.అనంతరం ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ మైనార్టీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు.ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనార్టీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆయన ఆంధోళన వ్యక్తం చేశారు.ఈ నిర్ణయాన్ని పున: పరిశీలించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ వక్ఫ్‌బోర్డు గతంలో వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించింది.దీనిని ముస్లిం సమాజం,వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే తిరోగమన చర్యగా పేర్కొంది.ఈ బిల్లు వక్ఫ్‌బోర్డు స్వయం ప్రతిపత్తిని నాశనం చేస్తుందని,వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తుందని బోర్డు వాదించింది.ఈ నిరసన తెలంగాణలోని మైనార్టీ వర్గాల నుంచి ప్రతిపాదిత సవరణలపై కొనసాగుతున్న ఆంధోళనలు ,వ్యతిరేకతను హైలెట్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,ముస్లిం మైనార్టీ కమిటి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి

...రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ

...ఢిల్లికి బయలుదేరిన ఆనగంటి కృష్ణ బృందం



**మునుగోడు,31మార్చి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ శాసన సభలో చేసిన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలనే డిమాండ్‌తో ఢిల్లీలో ఏప్రిల్ 2న చేపట్టబోయే ధర్నాకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ బృందం ఢిల్లీకి బయలుదేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ సోషల్ కన్వీనర్ సురిగే నరసింహ, చెరుకుపల్లి వెంకటయ్య,బాసరాజు యాదగిరి, గోసుకొండ శంకర్,చెరకు సైదులు,మాదగోని మల్లయ్య,చెరకు శంకర్,గోసుకొండ మల్లేష్, బత్తుల నాగరాజు,నాతి రాము,కొండూరు మల్లిఖార్జున్,చికిలమెట్ల నరసింహ, గోస్కొండ కృష్ణయ్య,నాగరాజు,సైదులు,లింగస్వామి ,పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



# ఘనంగా నరేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

భీమారం, ప్రభాతవార్త



భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి గారు తన జన్మదినాన్ని పురస్కరించుకొని,ఈ రోజు కొండగట్టు ఆంజనేయస్వామి వారిని కాంగ్రెస్ నాయకులతో సహా, దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా "సమాజానికి మరింత సేవ చేయడానికి కావలసిన శక్తి, యుక్తుల్ని తనకి ఆ ఆంజనేయా స్వామి ప్రసాదించాలని, అట్లాగే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అంశం తెరపైకి వచ్చిన తరుణంలో , మన ప్రియతమ నాయకులు ఆది శ్రీనివాస్ కు మంత్రివర్గంలో అవకాశం రావాలని మనస్ఫూర్తిగా వేడుకున్నట్టు వెల్లడించారు.వారి వెంట మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మదం వినోద్ కుమార్ గారు, మేడిపల్లి మేడిపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జలంధర్ రెడ్డి, మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి, భీమరం మండల కాంగ్రెస్ సీనియర్ నేత నీరటి మల్లేశం, భీమారం మండల అధికార ప్రతినిధి హరీష్, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నల్ల బ్యాడ్జీలతో రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలు

..నజీర్ మౌలానా ఖాస్మి

**కొండమల్లేపల్లి,31మార్చి,ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి పట్టణంతోపాటు గుమ్మడవల్లి పరిసర ప్రాంత గ్రామాల ముస్లిం సోదరులు సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.నెల రోజులపాటు



సాగిన పవిత్ర రంజాన్ మాసం తర్వాత ఆదివారం సాయంత్రం కనిపించిన నెలవంకతో ఉపవాసదీక్ష ముగిసింది. ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి మండల కేంద్రంలోని ఈద్గాలో ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ వేడుకల్లో చిన్నారులు,యువకులు,వృద్ధులు వందలాదిగా ఈద్గాకు తరలివచ్చి ప్రత్యేక సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా జమియతే ఉలేమా హింద్ మండల అధ్యక్షుడు మహ్మద్ నజీర్ మౌలానా ఖాస్మి మాట్లాడుతూ ఈద్గాలో నల్లబ్యాడ్జీలతో పవిత్ర రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలు చేయాల్సిరావడం బాధాకరమన్నారు.కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలు,వక్ఫ్ బోర్డుకు వ్యతిరేకంగా పార్లమెంటులో తీసుకువచ్చే బిల్లును అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం మతాలమద్య చిచ్చుపెట్టాలని చూస్తుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను ఉఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ముస్లింల మనోభావాలను,రావాల్సిన హక్కులకు భంగం కలిగిస్తుందని ఆరోపించారు.రంజాన్ పండుగ సందర్భంగా ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉన్న రంజాన్ మాసం ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు.ప్రార్ధనలతో అల్లా దీవెనలు పొందాలని వారి ప్రసంగంలో తెలిపారు.అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమనరెడ్డి ఈద్గాకు వచ్చి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.వేమనరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లుకు కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా వ్యతిరేకమన్నారు. రంజాన్ ప్రత్యేక ప్రార్ధనల సందర్భంగా ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం సోదరులతోపాటు పరిసన ప్రాంత,గ్రామాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# వరుస ప్రభుత్వ సెలవులతో కార్యాలయాల బందు....?

**-ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రలు పొందేదెలా...?**

**-రాజీవ్ యువ వికాస్ కు అప్లై చేసేది ఎప్పుడు...?**

**-సతమతమవుతున్న సామాన్య జనం ..**

**ఓవైపు సైట్ల మురాయింపు మరోవైపు వరుస సెలవులు..?**

**-రుణం సంగతి దేవుడెరుగు..**

**సర్టిఫికెట్లకే సమయం సరిపోయే....**



బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో 17 గ్రామపంచాయతీలో ఉన్నాయి అన్ని గ్రామాలలో ప్రజలు యువత ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత ఉపాధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ లోన్ల కోసం అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున అప్లై చేసుకోవాలనుకుంటున్నారు.

**వరుస ప్రభుత్వ సెలవులతో కార్యాలయాల బందు..**

ఒకేసారి శనివారం నుండి వరుసగా ఆది సోమ మంగళ వరుస సెలవులు రావడంతో గ్రామాలలో రాజీవ్ యువ వికాస్ కోసం అప్లై చేయాలనుకునే యువత ప్రజలు తమ కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఎప్పుడు ఇష్యూ అవుతాయో ఎప్పుడు పొందుతామని సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఎలా అప్లై చేసుకోవాలో తీరా సమయానికి సైట్ల మోరాయిస్తే తమ పరిస్థితి ఏందని బీర్పూర్ మండల ప్రజలు వాపోతున్నారు.

**రాజివ్ యువ వికాస్ కు అప్లై చేసేది ఎప్పుడు..?**

వరుస సెలవులు రావడంతో బుధవారం వరకు కార్యాలయాలకు సెలవు ఉండటంతో రాజీవ్ యువ వికాస్ పథకంలో అప్లై చేయడానికి చివరి తేదీ 5 వ తేదీ కావడంతో సమయానికి సర్టిఫికెట్లు అందుతాయో లేవోనని తీరా సమయానికి లెక్కకు మించి అప్లికేషన్లు కుల ఆదాయ ధ్రువీకరణ కోసం సమర్పిస్తే తమ ధ్రువీకరణ పత్రాలు ఇష్యూ చేసే సమయానికి ఎంత సమయం పడుతుందో అని ఆందోళన చెందుతున్నట్టు తెలుపుతున్నారు.

**ఓవైపు కార్యాలయాల్లో సైట్ల మురాయింపు.. ...**

**మరోవైపు వరుస సెలవులు..ఇక సర్టిఫికెట్లు ఇష్యూ అయ్యేది ఎప్పుడు..?**

ఇకపోతే గ్రామాలలో ప్రజలు యువత పెద్ద ఎత్తున ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాల కోసం ఆర్జీలు సమర్పించగా అవి ఇష్యూ కావడానికి చాలా సమయం పడుతుందని రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి ఆరా తీస్తే అధికారులు సైట్లు మోరాయిస్తున్నాయని పైనుండే నెట్ వర్క్ ప్రాబ్లం ఉంటుందని అంతా ఒకే ఉంటే సర్టిఫికెట్ ఇష్యూ చేయడానికి తమకు ఎటువంటి సమస్య లేదని చెప్తున్నట్టు సామాన్య ప్రజనికం పేర్కొంటున్నారు. రాజీవ్ యువ వికాస్ సైటు ఎప్పుడు బిజీగా ఉండటం వలన సర్టిఫికెట్లు ఇష్యూ చేయడానికి ఎక్కువ సమయం పడుతుందని ఆపరేటర్లు తెలుపుతున్నట్టు ప్రజలు తెలియజేస్తున్నారు. ఒకవేళ సెలవుల తర్వాత కూడా ఇలానే సర్టిఫికెట్లు ఇష్యూ చేసే సైటు ల లో మోరాయిస్తే తమ పరిస్థితి ఏందని తీరా సమయానికి ధ్రువీకరణ పత్రాలు అందకపోతే బాధ్యులు ఎవరని సామాన్య జనం యువత తమలో తాము చర్చించుకుంటూ ప్రశ్నిస్తున్నారు.

**సమయానికి ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు అందకపోతే బాధ్యులు ఎవరు...?**

మండలంలో అన్ని గ్రామాల నుండి ఇప్పటికే పెద్ద ఎత్తున యువత సామాన్య ప్రజానీకం కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం అప్లికేషన్లు సమర్పించి వాటిని ఇష్యూ చేపించుకోవడం కోసం ఎదురుచూస్తున్నారని ఒకవేళ సరైన సమయానికి ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు అందించకపోతే మళ్లీ సైట్లు మొరయిస్తున్నాయని అధికారులు జవాబు చెప్తే బాధ్యులు ఎవరని సామాన్య ప్రజనికం ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా గ్రామాలలో యువత ప్రజల అభిప్రాయం మేరకు అధికారులు సెలవులలో ఆపరేటర్లకు డ్యూటీ కేటాయించి సర్టిఫికెట్లు ఇష్యూ చేపిస్తే బాగుండేదని, ఇప్పటికైనా అధికారులు ముందు చూపుతో ఆలోచించాలని సమయం తక్కువగా ఉన్నందున వీలైనంతగా డే అండ్ నైట్ సమయాల్లో ఆపరేటర్లు అందుబాటులో ఉండి 5 వ తేదీ కంటే ముందుగా అర్జీ చేసుకున్న వారికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందేలా సహకరించాలని సామాన్య ప్రజనికం అధికారులను వేడుకుంటున్నారు.

## శ్రీ షిరిడి సాయి మందిరంలో సాయిసప్తాహం ప్రారంభం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రం బైపాస్ రోడ్ లోని శ్రీ షిరిడి సాయి మందిరంలో సాయిసప్తాహం నిన్న నుండి ప్రారంభమైంది. సోమవారం నుండి వచ్చే సోమవారం వరకు అఖండ సాయి నామ సప్తహం జరుగుతుందని, నిర్వాహకులు తెలిపారు. సన్నిధిలో ఒక వెయ్యి ఎనిమిది కలుశాలు స్థాపించి ప్రతిరోజు పూజలు జరుగుతాయని, ఎనిమిదో రోజు మళ్లీ సోమవారం రోజు (1008) ఒక్క వెయ్యి ఎనిమిది కలశాల జలాలను బాబాకు అభిష్నేక చేస్తారని సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. ఇందులో ఎనిమిది బ్యాచ్ల భక్తులు పాల్గొంటారని పగలు నాలుగు బ్యాచులు స్త్రీలు రాత్రి నాలుగు బ్యాచులు పురుషులు వారం పాటు జరిగే ఈ సాయి సప్తాహంలో పాల్గొంటారని, నిర్వాహకులు తెలిపారని తవుటు రామచంద్రం తెలిపాడు. అర్చకులు వేనయ్య గారు, ఒక వేద పండితులు పురాణ బ్రహ్మ బిరుదాకి తులు, సభావతి బ్రహ్మశ్రీ, తిగుళ్ల విష శ్వర్మ, ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మార కైలాసం, మానాల కిషన్, రామకృష్ణారావు, టి రవిచంద్ర, యాదగిరి మారుతిరావు, రామకిషన్ రావు, రామచంద్రం, భక్తులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో మరణించిన హోంగార్డ్ కుటుంబానికి 5 లక్షల సహాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యల రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న తోగిటి రాధా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మరణించగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 50 వేల చెక్కును నాలుగు లక్షల 50 వేల బాండును వారి కూతుర్లు రజిత రజనికి మోతే రోడ్ లోగల పార్టీ కార్యాలయంలో అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ ఏడీఈ జవహర్ నాయక్ టౌన్ ఏఈ లు సతీష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## రైతుల ఆర్థిక అభివృద్ధిలో సహకార సంఘాలు కీలకం

**-కొలనూర్ సింగల్ విండో చైర్మన్ రామ్మోహన్‌రావు**

**-కొలనూర్ సింగల్ విండో సర్వసభ్య సమావేశం**

కోనరావుపేట, ప్రభాతవార్త:



రైతుల ఆర్థిక అభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం కొలనూర్ సింగిల్ విండో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాజేశం సంఘం ఆదాయ, వ్యయాలను సభ్యులకు రైతులకు చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటీ ప్రహరీ గోడ తో పాటు, సుద్దాలలో ఎరువుల గోదాంలను నిర్మించుకోవడం జరిగిందన్నారు. సహకార సంఘాలు రైతుల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందిస్తాయన్నారు. రైతులు సకాలంలో రుణాలను చెల్లించి సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ధాన్యం సేకరణలో ఎలాంటి కొర్రీలు లేకుండా ధాన్యాన్ని సేకరించాలని రైతులు కోరారు. కొనుగోల కేంద్రాల్లో రైతులకు మోలిక వసతులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు,సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశవేని మహేశ్, డైరెక్టర్లు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాల పరామర్శ

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**

బీర్‌పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని పలు గ్రామాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మడిశెట్టి శ్రీనివాస్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారిని స్వగృహంలో పరామర్శించి అలాగే తుంగూరు గ్రామంలో ఇటీవల కీర్తిశేషులు అయిన చెప్పాలా సునీల్ , గాజుల పాపయ్య, చెవ్వ శ్రీనివాస్, మరియు నర్సింల పల్లె గ్రామానికి చెందిన జుంజులు సాగర్ కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి వారి కుటుంబ సభ్యులను స్వగృహంలో కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు. బిజెపి కార్యకర్తలకు పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎటువంటి కష్టం వచ్చిన ఎవరూ అధైర్యపడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, పాత రమేష్, శ్రీపతి రమేష్, బిజెపి యువ నాయకులు ఒగుల అజయ్ , మహేష్ యాదవ్, కందుకూరి లక్ష్మణ్, బండారి రవి, మామిడిపల్లి లింగన్న, శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, మార్చి 31, ప్రభాతవార్త

నెక్కొండ మండలం అమీన్‌పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు అనారోగ్యంతో బాధపడుతుండగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయన వెంట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, బూరుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుందని, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండగ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు,టిపిసిసి సీనియర్ నాయకులు, సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు సోమవారం వెంకట్రావు పేట దర్గా వద్ద రంజాన్ ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గత నెల రోజులుగా నియమనిష్టలతో ఉపవాస దీక్షలు



చేస్తూ వ్రతం పాటించారని, అల్లా అనుగ్రహం అందరిపై ఎల్లవేళలా ఉండాలని,అందరూ తమ జీవితాలను సుఖశాంతులతో ఆనందంగా గడపాలని కోరారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, నాయకులు ఎర్రోళ్ల హన్మాండ్లు యాదవ్,ఎండి రైసొద్దీన్ తదితరులు ఉన్నారు.

### వెంకట్రావుపేట్ ఈద్గా వద్ద

కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించు చుకొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగోనీ బాలయ్య మాజీ పట్టణ అధ్యక్షులు ఖమ్మం నాగరాజు సంపంగి సాయికుమార్ కత్తుల పవన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

### ఖుతుబ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సుజిత్ రావు

రంజాన్ పర్వదినం సందర్భంగా టీపీసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ నివాసానికి వెళ్లి పండగ సంబరాలలో పాల్గొన్నారు. ముజీబ్ రహీముద్దీన్ రిజ్వాన్ అన్నా ఆజుబర్ వారితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,మల్లాపూర్ మండల ఫిషర్మన్ అధ్యక్షులు రొడ్డ రాజు, వెంకట గిరి,బైండ్ల శ్రీకాంత్,కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అగ్రికల్చరల్ లైన్ విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని పారుపల్లికి ప్రత్యేకంగా కొత్త బ్రేకర్ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా నేడు అగ్రికల్చరల్ లైన్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ముత్తారం అదనపు సహాయ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. పారుపల్లి, ఓడేడు అగ్రికల్చరల్ లైన్‌కు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

కొనరావుపేట, ప్రభాతవార్త.



వేసవిలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని దాహార్తిని తీర్చేందుకు కొనరావుపేట మండలంలోని మల్కాపేట గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు బొల్లారం తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఎండలు మండిపోతున్న నేపథ్యంలో బాటసారులకు, వాహనదారులకు, ప్రయాణికులకు దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవదాస్, జవ్వాజి అంజయ్య, వేల్పుల తిరుపతి, ఇప్పపూల గణేష్, ఎక్కల్దేవి జలేందర్, బుట్టం మల్లయ్య, పాకాల అంజయ్య, ఎస్.చారి, జవ్వాజి ఎల్లయ్య తదితరులున్నారు.

## ఘనంగా ఈద్‌ఉల్‌ఫితర్ ప్రార్థనలు

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 31



పవిత్ర రంజాన్ మాసం చివరి రోజైనా ఈద్‌ఉల్‌ఫితర్ సందర్భంగా మండల కేంద్రం నుండి మేచరాజు పల్లి వైపు వెళ్ళు ఊరు చివరన గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో సోమవారం ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పరస్పరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు అనంతరం తమ పూర్వీకుల సమాధులకు పూలమాలలు వేసి నివాళులర్పించి దుతలను సమర్పించి సేమియా పాయసం పంపిణీ చేశారు ముస్లిం మత పెద్దలు మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ధర్నాను విజయవంతం చేయాలి

తొర్రూరు, మార్చి 31,ప్రభాతవార్త

ఆపరేషన్ కగారును నిలిపివేయాలని ఏప్రిల్ 8న జరుగు ప్రజా ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ ఎమ్ఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉద్దుల లింగన్న యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామం లో మహాధర్నా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో ఆదివాసులపై ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని నక్సలైట్లపై బూటకపు ఎన్‌కౌంటర్లను నిలిపివేయాలని వారి సంపద అయిన అడవిపై కార్పొరేట్ శక్తుల కన్ను పడి వారి కాళ్ళకింద ఉన్న 83 రకాల ఖనిజ సంపదను దోచుకోవడానికి వారికి అడ్డు వస్తున్న ఆదివాసులను వారికోసం పోరాడి ప్రశ్నించే నక్సలైట్లపై ఎన్‌కౌంటర్లు చేస్తూ హతమారుస్తున్నారని ఆరోపించారు.అంబాని,ఆదాని కంపెనీలకు పర్మిషన్ ఇవ్వడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడులు చేస్తూ హతమారుస్తున్నారని ఇటి చర్యలను వ్యతిరేకిస్తూ ప్రజలు ప్రజాస్వామిక వాదులు పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎల్లయ్య, సోమయ్య, నాగమ్మ, సోమక్క, దర్గయ్య, ఎనోబు, లక్ష్మి, నారాయణ, ఉప్పలమ్మ, మంగమ్మ, ఉపేంద్ర, కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : సిఐ

తొర్రూరు, మార్చి 31,ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సిఐ గణేష్ అన్నారు.సోమవారం డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం అకాడమీ డైరెక్టర్,సైబర్ యోధుడు,చిర్ర సతీష్,ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన,నివారణ కోసం కృషి చేద్దాం అనే వాల్ పోస్టర్‌ను సిఐ గణేష్ చే గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగిన కొద్ది ఆన్‌లైన్,సైబర్ మోసాలు పెరిగాయని ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఇట్టి మోసాల వల్ల అనేక మంది ఆర్థికంగా నష్టపోతున్నారని వీటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే నివారించడం సాధ్యం అవుతుందని తెలిపారు.అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్‌కాల్స్ లిఫ్ట్ చేయకూడదని,అనుమానాస్పద లింక్స్ ఓపెన్ చేయవద్దని ఓటిపి అడిగితే చెప్పవద్దని పలు సూచనలు ఈ నేరాల వల్ల భారతదేశం సంవత్సరానికి వందల కోట్లు నష్టపోతుందని దీని నుండి బయటపడడానికి అవగాహన ఒక్కటే పరిష్కారమని తెలిపారు. ఎస్సైలు ఉపేందర్,రామ్‌జీ నాయక్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఆత్మకూర్ మెట్‌పల్లి పద్మశాలి సంఘ అధ్యక్షుడిగా సత్యనారాయణ

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోనిఆత్మకూర్ మెట్ పల్లి పద్మశాలి సంఘంలో సోమవారం నిర్వహించిన సంఘం ఎన్నికలలో సంఘ అధ్యక్షుడిగా నడికట్ల సత్యనారాయణను సభ్యులు అందరూ ఏకగ్రీవంగా మూడవసారి ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.అధ్యక్షుడితో పాటు, శాశ్వత గౌరవ అధ్యక్షులుగా బండి గంగాధర్,ఉపాధ్యక్షులుగా గంగుల అంజయ్య,బండి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా మ్యాన లింబాద్రి, కోశాధికారిగా మ్యాన ప్రసాద్,సహాయ కార్యదర్శిగా గుజ్జేటి విజయ్,పంచ కమిటీ సభ్యులుగా నడికట్ల రమేష్, చిలివేరి విద్యాసాగర్, బాస నరేందర్, రాపెల్లి రవి, గుంటుక రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా మూడవసారి అధ్యక్షుడిగా ఎన్నికైన సత్యం మాట్లాడుతూ..సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి, సంఘం అభివృద్ధికి తన వంతుగా అందరి సహకారంతో కృషి చేస్తానని అన్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మైసమ్మ తల్లికి కుంకుమ పూజలు అన్నదాన కార్యక్రమం

వీర్నపల్లి ప్రభాత వార్త //



మండలంలోని ఎర్రగడ్డ తండా గ్రామాంలో ప్రతి సంవత్సరాం తెలుగు నూతన సంవత్సరాం ఉగాది పండుగ మరుసటి రోజు నిర్వహించే మైసమ్మ తల్లి ఉత్సవాలను సోమవారం రోజు మైసమ్మ తల్లి భక్తురాలు జ్యోతి బాయి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ లక్షి మ్మనరసింహ స్వామి మండపం వద్ద కుంకుమ పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి పూజ కార్యక్రమనికి మండలంలోని వివిధ గిరిజన గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమంలో రంగంపేట స్వాములు, ఎర్రగడ్డ తండా గ్రామ ప్రజలు బానోత్ పంతులు, మాలోత్ గంగారాం, భూక్యా జగ్మాల్, బానోత్ రాజు, బానోత్ శ్రీనివాస్, బానోత్ మోహన్, రమేష్, భీంజి, తిరుపతి, రాజు, సంగు, బంతిలాల్, జలపతి, నవీన్, కిషోర్, గజన్, మహిళలు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లాలోని అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ్, జైన్ మరియు పార్శి)లకు చెంది!!న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఓ బి ఎమ్ ఎం ఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులు, పూరించిన దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, హార్డ్ కాపీ, అవసరమైన పత్రాలను జత పరిచి మండల ప్రజాపాలన సేవా కేంద్రం (గ్రామీణ ప్రాంతాలలో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని స్పష్టం చేశారు

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ నిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్డు పనులకు సోమవారము భూమి పూజ నిర్వహించారు. గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామానికి రూ. 5 లక్షల రూపాయల మంజూరు కాగా అట్టి పనులకు భూమి పూజ చేశారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. కుల సంఘ భవనాలు, ఇతరత అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి శాఖ అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి గడ్డమీద ప్రసాద్ రెడ్డి, బిజెపి నాయకులు దేవేందర్ యాదవ్, కృష్ణ కాంత్ యాదవ్, శ్రావణ్ యాదవ్, కోడి రమేష్, హనుమాన్లు, గణేష్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, మల్లేష్ యాదవ్, గుర్రపు నాగరాజు, అన్వేష్ భాస్కర్ రెడ్డి, చంద్రం యాదవ్, మాజీ సర్పంచ్ అల్లే సత్యం లతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. నిధులు మంజూరు చేసిన మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి

వీర్నపల్లి ప్రభాత వార్త//



వీర్నపల్లి మండలంలోని లాల్ సింగ్ తండా గ్రామంలో సోమవారం రోజు సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కును భూక్య ప్రవీణ్ కు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు భూక్య విట్టల్ నాయక్, భూత్ అధ్యక్షులు రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవ్ సింగ్ నాయక్, హరి సింగ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ఈద్‌ఉల్‌ఫితర్ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మైనార్టీల అత్యంత పవిత్రమైన ఈద్‌ఉల్‌ఫితర్ రంజాన్ పర్వదిన వేడుకలు సోమవారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఈద్గాలో మైనార్టీ సహోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ వేడుకలలో రాష్ట్ర వక్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని పాల్గొన్నారు. రంజాన్ పురస్కరించుకొని పలువురు చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ వేడుకలలో పెద్ద ఎత్తున మైనార్టీ సహోదరులు పాల్గొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సిరిసిల్ల వార్త

## ఘనంగా రంజాన్ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త

జిల్లా కేంద్రంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రంజాన్ పురస్కరించుకొని ఈద్గా లో మత గురువు ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అలాయ్ బలాయి చేస్తున్నారు. పలువురు రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు

భువనగిరి, మార్చి 31 ప్రభాతవార్త



:రంజాన్ పండగనుముస్లింలు జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగాజరుపుకున్నారు. నూతన దుస్తులు ధరించి చిన్నాపెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనంచేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలుతెలుపుకున్నారు. అనంతరం గతించిన తమ కుటుంసభ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. భువనగిరి పట్టణంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు రంజాన్ శుభాకాంక్షలుతెలిపారు. జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అలాగేజిల్లాపరిధిలోనిమోత్కూరు, ,చౌటుప్పల్, అడ్డగుడూరు, గుండాల, ఆలేరుతదితరమండలాల పరిధిలోని ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# సాయికుమార్ ను కుట్రపూరితంగా హత్య చేశారు

## అంతకులను కఠినంగా శిక్షించాలి మృతుని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్రేషియా చెల్లించాలి పౌరహక్కుల ప్రజా సంఘాలు డిమాండ్



ప్రభాతవార్త ఎలిగేడు

ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన పూరెల్ల సాయికుమార్ 17 ను మార్చి 27న గొడ్డలితో దారుణంగా హత్య చేయడం పరువు హత్య కాదని కుట్రపూరితంగా హత్య చేశారని పౌర హక్కుల విప్లవ రచయితల సంఘం తెలంగాణ ప్రజా ఫ్రంట్ దళిత విభరేషన్ ఫ్రంట్ నాయకులు ఆరోపించారు సోమవారం ముప్పిరి తోట గ్రామంలో పూరెల్ల పరశురాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమారస్వామి దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమరయ్యలు మాట్లాడుతూ దేశం శాస్త్ర విజ్ఞాన రంగాల్లో అభివృద్ధి చెందిన కుల వివక్ష అంతరాలు లేవని పాలకులు చెబుతున్న మారుమూల గ్రామాల్లో పట్టణాల్లో తక్కువ కులం ఎక్కువ కులం అనే వివక్ష ఇంకా కొనసాగుతుందన్నారు రెండేళ్లుగా సాయికుమార్ ఇదే



గ్రామానికి చెందిన ముదిరాజు కులానికి చెందిన అమ్మాయి ప్రేమించుకుంటున్న కులం అంతరాలు వారి ప్రేమను అంగీకరించక యువకున్ని దారుణంగా హత్య చేయడం ప్రతి ఒక్కరూ ఖండించవలసిన విషయం అన్నారు ప్రేమ విషయం ఇరు కుటుంబాలకు తెలిసి పంచాయతీ నిర్వహించి పెళ్లి చేస్తామని రాజి అయినా అమ్మాయి తండ్రి ముత్యం సదయ్య భార్య సమత మేనమామ సదయ్యలు పెళ్లి ఇష్టం లేని సాయి కుమార్ ను కుట్రపూర్తంగా హత్య చేశారని తెలిపారు సాయికుమార్ హత్య వెనుక ఇదే గ్రామానికి చెందిన చీకటి మల్లయ్య చీకటి హరీష్ ల సమయంతోనే ఇంత దారుణానికి ఒడిగట్టారని ఈ పాశవిక హత్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు సమాజంలో కులం పేరుతో హత్యలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని గ్రామ మండల కేంద్రాలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు ముప్పిరి తోట గటనపై సమగ్ర విచారణ చేసి హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్రేషియా చెల్లించాలన్నారు ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్ విప్లవ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య పౌర హక్కుల సంఘం నాయకులు బొంకూరి లక్ష్మణ్ సత్యనారాయణ పుట్ట రాజన్న రెడ్డి రాజుల సంపత్తు పాల్గొన్నారు

# ఘనంగా ఈద్ - ఉల్ - ఫితర్ (రంజాన్) వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

ఆత్మపరిశుద్ధి, పాపప్రక్షాళనం, దానధర్మాచరణము, విశ్వ మానవతా ప్రబోధము, స్నేహ సౌభాతృత్వం, శాంతి సామరస్యాలకు ప్రతీకగా జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంతో పాటు అన్ని గ్రామాలలో ముస్లింలు సోమవారం ఆనందోత్సాహాల మధ్య రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ నెలసరి రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించిన ముస్లింలు ఆదివారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను (ఉపవాసాలను) విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయ బద్దంగా జరుపుకున్నారు. పండుగా రోజున తయారు చేసిన తీపి వంటకం అయిన షిర్ ఖుర్మాను స్వీకరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానంలో ఈద్ - ఉల్ - ఫితర్ పండుగ ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్ధనలు నిర్వహించారు. స్థానిక ఈద్గాల వద్ద మత గురువులు మౌలానా మొహమ్మద్ నౌమాన్ హష్మీ చదివి వినిపించిన ఖురాన్ లోని సూక్తులను అల్లాహ్ ఆదేశాలను ముస్లిం సోదరులు ఆలకించారు. దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫీత్ర వస్త్ర దానం తో పాటు షీర్ ఖుర్మా ను పంచారు. ఇతర మతాలకు చెందిన తమ మిత్రులకు, ఇరుగుపొరుగు వారితో పరస్పరం అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ పండుగ సందర్భంగా పెద్దలు పిల్లలకు ఈది (నగదు రూపంలో బహుమానం) ఇవ్వడం సాంప్రదాయం. ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ తెలుపుతూ సందడిగా కనిపించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మౌలానా నజీర్, ఖాయముద్దీన్, ఎండి. సాబీర్, గులాం హుస్సేన్, ఎంఏ. హుస్సేన్, ఎండి. జాకీర్, ఎండి. నజీర్, జమ్మికుంట మండలం మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సయ్యద్ సమీర్, ఈద్గా దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అహమ్మద్, లతీఫ్, హుస్సేన్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల నియామకం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా డీసీసీ అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు సోమవారం ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన గ్రామ శాఖ అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో నియామక పత్రాలను అందజేశారు. గ్రామ శాఖల అధ్యక్షులుగా నియమితులైన వారు వంతడుపుల మ్యాడదా తిరుపతి రెడ్డి, రాచపల్లి మూడెత్తుల మల్లేష్, టేకుర్తి తోడేటి కిషన్, చిన్నకోమటిపల్లి మూడెడ్ల రమేష్, సిరిసేడు భోగం సాయి కుమార్, పాతర్లపెల్లి బైరెడ్డి కొండాల్ రెడ్డి, మల్యాల గురుకుంట్ల స్వామి, లక్ష్మాజీపల్లి బండి మల్లయ్య, కనగర్తి మిట్ట మోహన్ రావు, శ్రీరాములపల్లి మేకల సురేష్, ఇల్లందకుంట మీస రాజయ్య లకు నియామక ఉత్తర్వుల పత్రాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెద్ది శివ కుమార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు మారపల్లి ప్రశాంత్, ఎక్కటి సంజీవరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గైకోటి రాజు, గూడెపు ఓదెలు, మానసాని రవి, కోడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వొడితల ప్రణవ్ కృషి ఫలించింది

### -- ఆయకట్టు పరిధిలోని గ్రామాలకు నీరు విడుదల

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. కమలాపూర్ మండలంలోని వంగపల్లి, నేరెళ్ళ, శనిగరం, గోపాల్ పూర్ గ్రామాల్లో ఉన్న రైతులు సాగునీరుకు ఇబ్బంది పడుతున్నారని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ప్రణవ్ ఆయకట్టు గ్రామాల్లోని పంట చేలల వద్దకు స్వయంగా వెళ్లి వాటిని పరిశీలించారు. చేతికొచ్చిన పంట నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు ఆ విషయాన్ని ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే స్పందించి సంబంధిత ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు కృషి చేశారు. నీటి విడుదలకు కృషి చేసిన ప్రణవ్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయకట్టు పరిధిలో ఉన్న గ్రామాలతో పాటు చెక్ డ్యాం నింపడం వల్ల బావుల్లో సమృద్ధిగా నీరు ఉంటుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు..



## హుజురాబాద్ లో ఒకేసారి రెండు చోట్ల చోరీ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలో సోమవారం తెల్లవారుజామున రెండు దుకాణాలలో చోరీ జరిగింది. బాధితుల కథనం ప్రకారం.... హుజురాబాద్ పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ చౌరస్తాలో పోరండ్ల సమ్మయ్యకు చెందిన రాఘవేంద్ర కిరాణం, జనరల్ స్టోర్ షట్టర్ తాళాలు పగలగొట్టి దుకాణంలోని కౌంటర్ లో ఉన్న 25 వేల నగదును, ఇతర విలువైన కిరాణా సామాన్లను ఎత్తుకెళ్లినట్లు, వరంగల్ రోడ్డులోని పరమేశ్వర ఎలక్ట్రికల్, వైన్డింగ్ దుకాణంలో షట్టర్ తాళాలు తీసి కౌంటర్ లో దాచిన రూ. 25 వేల నగదు, ఐదు తులాల వెండిని దొంగిలించారు. కాగా ఎలక్ట్రికల్ షాప్ వద్ద అమర్చిన సీసీ కెమెరాలలో గుర్తు తెలియని దొంగ తెల్లవారుజామున 3.30 నిమిషాలకు తాళాలు తెరిచే దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అన్నపూర్ణ చౌరస్తాలోని రాఘవేంద్ర కిరాణం వద్ద 2.30 నిమిషాలకు చోరీ జరిగినట్లు సీసీ కెమెరాలో రికార్డయింది. ప్రధాన రహదారి పై ఉండే దుకాణాలలో దొంగతనాలు జరగడం పట్ల పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చోరీ సమాచారం తెలుసుకున్న హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ రెండు దుకాణాలలో జరిగిన చోరీ గురించి బాధితులను తెలుసుకొని సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.



## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి..

**మానకొండూర్ ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో నిర్వహించిన రంజాన్ పండుగ వేడుకల్లో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం



పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సందర్భంగా నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. రాష్ట్రంలో హిందువులు, ముస్లింలు సోదర భావంతో కలిసిమెలిసి ఉంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీంద్ర చారి, మర్రి ఓదెలు, తిరుమల్ రెడ్డి, కోంద్ర సురేష్, శ్రీనివాస్ రెడ్డి, ఇర్ఫాన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలలో పవిత్ర రంజాన్ పండుగ వేడుకలను సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని



ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత గురువులు రంజాన్ పండుగ సందర్భంగా పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు. ఖురాన్ లో చెప్పిన విషయాలను తూచా తప్పకుండా ప్రతి ముస్లిం పాటించాలని అన్నారు. శాంతియుతంగా జీవించాలని, పేదలకు సాయం చేయాలని, ప్రజలందరూ ధనిక, పేద తేడా లేకుండా పండుగ జరుపుకోవాలని తెలిపారు. ప్రార్థనల అనంతరం చిన్న, పెద్ద తేడా లేకుండా ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. అనంతరం పూర్వీకుల సమాధుల వద్ద ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మత గురువు ముఫ్తీ షాకీర్, ముస్లిం నాయకులు ఎండి. ముజాహిద్ హుస్సేన్, ఎండి. జలాలుద్దీన్ అక్బర్, కరీం, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పక్షి నెమలిని కాపాడిన యువ రైతు

### -- రేంజ్ ఆఫీసర్ కు అప్పగింత

**కమలాపూర్, ప్రభాత వార్త:**

యువ రైతు పుల్ల కిరణ్ జాతీయ పక్షి నెమలిని కాపాడి హన్మకొండ అటవీ శాఖ అధికారికి అప్పగించిన సంఘటన సోమవారం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మరిపల్లి గూడెం గ్రామంలో చోటుచేసుకుంది. పుల్ల కిరణ్ అనే యువ రైతు తన వ్యవసాయ బావి దగ్గరికి వెళుతుండగా నిస్సహాయ స్థితిలో పొదలలో కొట్టుకుంటున్న నెమలిని కాపాడి స్థానిక కమలాపూర్ పోలీస్ స్టేషన్ కి వెళ్ళి సిఐకి విషయం తెలపగా తక్షణమే స్పందించిన సిఐ హరికృష్ణ రేంజ్ ఆఫీసర్ కి సమాచారాన్ని అందజేయడంతో నెమలిని సురక్షితంగా ఆ రేంజ్ ఆఫీసర్ కి అప్పగించినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.



# నగర ప్రజల త్రాగునీటి సమస్యను తీర్చండిఎమ్మెల్యే గంగుల కమలాకర్

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

గత పదేళ్ల కాలంలో కరీంనగర్లో ఎలాంటి త్రాగునీటికి ఇబ్బందులు పడలేదని,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం జీవో నెంబర్ 885 ద్వారా ఎల్ఎండిలో ఎప్పుడు 13 టీఎంసీల నీరు ఉండేటట్టు చర్యలు తీసుకున్నారని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు.. కేసీఆర్,ముందుచూపుతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం ద్వారా కరీంనగరే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలు త్రాగునీటికి సాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉన్నారని చెప్పారు.వచ్చే వారం రోజుల్లో గా ఎల్ఎండిలో నీరు నింపకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమాయత్తం చేసి ధర్నా నిర్వహిస్తామన్నారు..రాబోవు మూడు నెలల్లో కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉన్నందున పరిష్కారం చూపాలని సోమవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి లోయర్ మానేరు డ్యామ్ ను మాజీ మంత్రి,కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ సందర్శించారు.ఈ సందర్భంగా డ్యామ్ కు చేరుకున్న ఎమ్మెల్యే మొదటగా డ్యామ్ లోని నీటిమట్టాన్ని పరిశీలించి, అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ పక్షాన కరీంనగర్ నగరానికి త్రాగునీటిని సరఫరా చేసే ఎల్ ఎం డి ని సందర్శించడం జరిగిందన్నారు.ఎల్ఎండి ద్వారా కరీంనగర్ నగరానికి త్రాగునీటి సరఫరాతో పాటు, దిగువ ప్రాంతమైన సూర్యాపేట వరకు త్రాగునీరు సాగునీరు అందిస్తుందన్నారు. అంతేకాకుండా కరీంనగర్ చుట్టుపక్కల గల 12 లక్షల మందికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందిస్తుందని తెలిపారు. అయితే గత సమైక్య పాలనలో 2012 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం రాకముందు, నీటి సమస్యలపై యుద్ధాలు జరిగేవన్నారు.అందులో భాగంగా ఎల్ ఎం డి నుండి దిగువ ప్రాంతానికి నీరు విడుదల చేయడాన్ని తానే స్వయంగా అడ్డుకొని ఇసుక బస్తాలు వేసిన సంఘటనను గుర్తు చేశారు.అలాంటి పరిస్థితి మళ్లీ రాకుండా చూసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ 10 సంవత్సరాల పాలన కాలంలో ఏనాడు నీటి కోసం ఏ నాయకులు కూడ నిరసన వ్యక్తం చేసిన దాఖలాలు లేవన్నారు. 10 సంవత్సరాల పాటు ఎల్ ఎం డి. నిండుకుండగా ఉంచేందుకు కెసిఆర్ ప్రభుత్వం జీవో నెంబర్ 885 ను అక్టోబర్ 30 వ తారీఖు 2017వ సంవత్సరంలో విడుదల చేసిందని తెలిపారు. ఈ జీవో ద్వారా ఎల్ఎండిలో ఎప్పుడు 13 టీఎంసీల నీరు నిలువ ఉండేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిరోజు నీటి సరఫరా చేసామని, అదేవిధంగా 24 గంటల నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కానీ ప్రస్తుతం లోయర్ మానేరు డ్యామ్ లో సుమారు 5.7 టీఎంసీల నీరు నిల్వ ఉందని గత పది సంవత్సరాల కాలంలో ఏనాడు ఈనెల 31 వ తారీకున ఇంత తక్కువగా నీటిమట్టాన్ని చూడలేదన్నారు. ఎల్ ఎం డి లో ఉన్న నీటిని కిందికి తరలించడం తప్ప ఎగువ ప్రాంతంలో గల మిడ్ మానేరు, ఎల్లంపల్లి, ఎస్ ఆర్ ఎస్ పి నుండి ఎల్ఎండి కి నీటిని తీసుకురావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 5.7 టిఎంసి నీళ్లలో 2.5 నీళ్లు డెడ్ స్టోరేజ్ గా ఉంటుందని, మిగతా 3.2 టీఎంసీ నీళ్లు మాత్రమే ఉంటాయని ఈ నీటి ద్వారా ఏప్రిల్ మే జూన్ మాసాలలో కరీంనగర్ ప్రజలకు త్రాగునీటిని అందించడం సాధ్యం కాదన్నారు. అయితే దిగువ ప్రాంతానికి నీటిని పంపించడంలో మేము వ్యతిరేకించడం లేదు కానీ, ఎగువ ప్రాంతం నుండి నీటిని తీసుకువచ్చి ఎల్ ఎం డి నింపి దిగువ ప్రాంతానికి నీటిని పంపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గతంలోనే 3.3 టీఎంసీ నీరు ఉంటుందని ఇరిగేషన్ ఎస్. ఈ. కమిషనర్ కు లేఖ రాసారని కానీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ త్రాగునీరుపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు.కనీసం త్రాగునీరు అయిన అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, వాల రమణారావు, మేచినేని అశోక్ రావు, బోనాల శ్రీకాంత్, ఐలేందర్ యాదవ్, కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, దుర్శేడు మాజీ ఉపసర్పంచ్ సుంకిసాల సంపత్ రావు, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుడా మాజీ డైరెక్టర్ నేతి రవివర్మ, నాయకులు నారదాసు వసంతరావు, వొద్నాల రాజు, గడ్డం ప్రశాంత్ రెడ్డి, చల్లోజు శ్రీనివాస్, పాల్గొన్నారు.



# జై బాబు జై భీమ్ జై సంవిధాన్ గ్రామాల్లో ప్రచారం చేయాలి

*శంకరపట్నం, ప్రభాతవా*

శంకరపట్నం మండల కేంద్రంలో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగాని బసవయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులు మండల కోఆర్డినేటర్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడారు బిఆర్ అంబేద్కర్ను బిజెపి పార్టీ అవమానపరిచిందని పార్లమెంట్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ ను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. గ్రామస్థాయి బ్లాక్ స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలను అన్ని స్థానాల నాయకులను నాయకత్వం వహించాలన్నారు. పార్టీలో గల కుల మతం భేదం లేకుండా వర్గాలు లేకుండా పార్టీని ముందుకు నడిపించి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు. మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో బహిరంగ సభలు ర్యాలీలు ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి ప్రజలకు కాంగ్రెస్ పథకాలను తెలియజేయాలని తెలిపారు. గ్రామాలు పర్యటించి కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి మత్స్య గిరింద్ర స్వామి ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షురాలు చింత రెడ్డి పద్మ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అజయ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మమ్మద్ షారుఖ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇసుక ట్రాక్టర్ల స్పీడ్ కు కళ్లెం వేసేదేవరు?

*చిగురుమామిడి, ప్రభాతవార్త:*

చిగురుమామిడి మండలం లో ఇసుకా సురులు తమ వ్యాపారం కొనసాగింపులో రాత్రి లేదు పగలు, పండుగ, సెలవు దినం లేదు. తమ ఇష్టారాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్ల లో ఇసుక తరలిస్తున్నారు. ఇక పొద్దంతా రోడ్డు పై ఇసుక లోడుతో వచ్చే ట్రాక్టర్ స్పీడ్ మాములుగా ఉండదు. పక్కన వెళ్లాలంటే ఇతర వాహనదారులు, బాటసారులు జంకుతున్నారు. ఇసుక తీసుకు వెళ్లే డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ ఉందా, బ్యాడ్జ్, ట్రాక్టర్ కు ఫిట్నెస్ ఉందా, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, వాహన పరిమితి ఎం? వంటి అంశాలను అధికారులు ఎంత వరకు తనిఖీలు చేస్తున్నారు. మైనర్లు సైతం ఇసుక ట్రాక్టర్లు నడుపుతున్న దృశ్యాలు నిత్యం మనం రోడ్డు మీద చూస్తున్నాము. కనీస నిబంధనలు పాటించకుండా యథేచ్ఛగా లక్షల రూపాయల ఇసుక వ్యాపారం చేస్తూ, నిబంధనలు తుంగలో తొక్కుతున్న ట్రాక్టర్ యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇసుక వాహనాలకు నెంబర్ ప్లేట్లు కూడా సరిగా కనిపించే విధంగా ఉండటం లేదని, ట్రాఫిక్ స్టిక్కర్లు కూడా ఒక్క ట్రాక్టర్ కు కనిపించడం లేదని వారు అంటున్నారు. ఇసుక ట్రాక్టర్ల తో నిత్యం ప్రమాదాలు పొంచి ఉన్నాయని కనీస రోడ్డు సేఫ్టీ జాగ్రత్తలు పాటించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ఇసుక వాహనాలను గుర్తించి సంబంధిత శాఖ కు ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు.



# కరీంనగర్ వార్త

# ఏఎస్ఐ కి ఘనంగా వీడ్కోలు

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి పదవి విరమణ పొందిన ఏఎస్ఐ వీరయ్య కు సహచర సిబ్బంది,అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.



కమిషనరేట్ సిసిఎస్ లో వీరయ్య కానిస్టేబుల్ గా చేరి హెడ్ కానిస్టేబుల్, ఏ ఎ స్ ఐ గా పనిచేశారు. బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతాల్లో పనిచేసిన నేరస్థులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించే వీరయ్య ఎక్కువకాలం సి సి ఎస్ లో పనిచేశారు. ఆదివారం విధినిర్వహణకు చివరి రోజు కావడంతో సి సి ఎస్ అధికారులు సిబ్బంది ఏఎస్ఐ వీరయ్య ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమం లో ఏసిపి కాశయ్యా, ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాపాక రాజేశ్వర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి..

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాపాక రాజేశ్వర్ భార్య పుష్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



సత్యనారాయణ కాంగ్రెస్ నాయకుడు రాజేశ్వర్ ను కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ముందుగా మృతి చెందిన ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, ఏఎంసీ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మల అర్చన భగవాన్ రెడ్డి, దావ శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర సతీష్, మండల ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీధర్, మండల యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్, రాపాక సుభాష్, తాళ్ల నరేష్, కన్నవేణి మదనయ్య, చుక్క కొండయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ప్రభుత్వ భవనం

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండల కేంద్రం లో ప్రభుత్వ భవనాలు లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణాలు చేసి వాటిని లక్షణంగా వదిలివేస్తున్న భవనాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. పై చిత్రం లో చూడండి గతం లో వ్యవసాయ శాఖ కోసం వాడుకున్న ఈ ప్రభుత్వ భవనం ప్రస్తుతం నిరుపయోగంగా మారిపోయిన దృశ్యం ప్రభాత వార్త కెమెరాకు చిక్కడం తో సోమవారం రోజున క్లిక్ అనిపించడం జరిగింది. ఇప్పటికే మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నిర్మించిన భవనం సైతం నిరుపయోగంగా ఉన్న విషయం తెలిసిందే. అయ్యా పాలకులారా, ప్రభుత్వ అధికారులారా ఈ నిరుపయోగంగా ఉన్న ఈ ప్రభుత్వ భవనాలను వెంటనే వాడుకం లోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త మార్చి 31*

మనిషిలోని ద్వేష భావాన్ని, ఆధర్మాన్ని రూపు మాపే గొప్ప పండుగ రంజాన్‌నేడు రాయపర్తి మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొని,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,శుభాకాంక్షలు తెలిపి గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు!!వర్ధన్నపేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్ మరియు మండల నాయకులు ఎస్కే రఫీక్ లు ఇచ్చిన కుటుంబ ఆథిత్య విందులో పాల్గొన్నారు,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి,పూల మాల లు,శాలువాతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూపవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి,ఈరోజు పండుగజరుపుకుంటున్న ముస్లింలందరికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రేడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం,ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు,ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా మత సామ్రాస్యం వెలువరిస్తూ ఉంటాయాన్ని,తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని కులాలకు మతాలకి న్యాయం జరుగుతుందని తెలిపారు, ఝాన్సి రెడ్డి గారి వెం బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మైనారిటీ సోదరులు, స్థానిక నాయకులు తదితరులు



# అడ్డుకునే వారి కబ్జాలో నాలుగో జంక్షన్ !

## ఆ ఇరుకు జంక్షన్ విస్తరణ ఎప్పుడో ?

## రోడ్డు దాటాలన్న అవస్థ

*(పరకాల ప్రభాత వార్త)*

పరకాల పట్టణంలో నాలుగో జంక్షన్ నిర్మాణానికి గ్రహణం పట్టినట్లే నా అని జనం చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో అనేక విమర్శలు చేస్తున్నారు. కాగా పరకాల పట్టణ సుందరీకరణలో భాగంగా రహదారుల్లోని ప్రధాన ప్రాంతాలను గుర్తించి ఎంపిక చేశారు. ఒకటి అంబేద్కర్ సెంటర్ ( పరకాల భూపాలపల్లి హన్మకొండ హుజురాబాద్) వద్ద జంక్షన్, అలాగే పరకాల హుజురాబాద్ మొగుళ్లపల్లి కూడలి వద్ద జంక్షన్, మూడోది పరకాల విలీన గ్రామమైన రాజపేట వద్ద జంక్షన్, నాలుగోది బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద నిర్మాణం చేయాలని సంకల్పించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే బి ఆర్ ఎస్ హయాంలో మూడు జంక్షన్ లు పూర్తి అయ్యాయి. ఆనాటి నుంచి నాలుగో జంక్షన్ కు గ్రహణం ఏర్పడింది. ఎందుకంటే జంక్షన్ చెంత అప్పటి అధికార పార్టీకి చెందిన వారి భవనాలు ఉండడం గమనార్హం. ఎలాగైనా జంక్షన్ పనులు నిలిపివేయాలని పావులు కదిపి సఫలీకృతులయ్యారు. అయితే అనుహ్యంగా ప్రభుత్వం మారడంతో వారంతా మూకుమ్మడిగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ నిర్మాణం జరుగుతోందని జడుపుతో ఆ పార్టీ నాయకులతో కుమ్మక్కై అడ్డుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అసలే బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద రహదారి ఇరుకుగా ఉంటుంది. నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో రోడ్డు దాటాలన్నా అవస్థలు పడాల్సిన దుస్థితి. అసలు ప్రథమంగా ఏర్పాటు చేయాల్సిన జంక్షన్ బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్. అలాంటిది ఇప్పటికీ నిర్మాణం చేపట్టకపోవడం విడ్డూరమని పలువురు విమర్శిస్తున్నారు. ఒకవైపు హుజురాబాద్ రూటు లో దర్గా ఉంటుంది. అదే దర్గాకు వెల్లంపల్లి రోడ్డు ఉంటుంది. దర్గా ప్రహరీ గోడ ఆనుకొని అడ్డాలు ఏర్పాటు చేసుకొని వాటిని అద్దెకు ఇచ్చుకుని దర్జాగా జీవిస్తున్నారు. ఆ చౌరస్తా సెంటర్ లోనే ఈద్గా మసీదు వద్ద ముస్లింల జెండా గద్దె ఉంటుంది. ఇక్కడ కూడా ఇరుకు రోడ్డు పైనే చిరు వ్యాపారాలు వేలల్లో నిర్వహిస్తుంటారు. ఈ సెంటర్ వద్దనే లోకల్ ,హన్మకొండ ఆటోలకు అడ్డ. ఈ ప్రాంతంలో ఒక్క వాహనం ఆగితే వెనుక 100 వాహనాలు నిలిచిపోతాయి. దాంతో జనం అనేక అవస్థలకు గురికావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్కసారి ప్రమాదం, వ్యాధిగ్రస్తులను తీసుకు వెళ్లే 108 అంబులెన్స్ కూడా ఆ వాహనాల మధ్యలో నిచ్చిపోవాల్సిన పరిస్థితి ఉంటుంది. అర్హత లేని వాహనదారులకు అవగాహన లేక అంబులెన్స్ కు దారి ఇవ్వకపోవడం గమనార్హమని స్థానికులు విమర్శిస్తున్నారు.



# తక్షణమే రేవంత్ రెడ్డి పై దేశద్రోహం కేసు పెట్టాలి.

**ఆకరికి తన భూ దాహానికి విశ్వవిద్యాలయాలు కూడా బలికాక తప్పడం లేదు.**

**గుడి జోలికి బడి జోలికి వెళ్లినోడు పాడుగెళ్లినట్టు చరిత్రలో లేదు.**

**నెమళ్ళ హింస విషయంలో, సెంట్రల్ యూనివర్శిటీ భూముల అక్రమ అంశం లో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి.**

**ప్రధాని కావాలని కలలు కంటున్న రాహుల్ గాంధీ తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలి.**

*మార్చి 31, ప్రభాతవార్త బాలసముద్రం :*

రాహుల్ గాంధీ కి విశ్వవిద్యాలయాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, దేశం పట్ల జాతీయ పక్షి పట్ల ఏ మాత్రం గౌరవం ఉన్నా, దేశభక్తి ఉన్నా రేవంత్ రెడ్డిని తక్షణమే సిఎం గా తొలగించాలి అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు సర్వేలు చేసి, కన్నేసి పెట్టిన భూములను ఇప్పుడు సిఎం కాగానే కాజేస్తున్నాడు.హెచ్ సీ యు లో గతంలో ఫుట్ బాల్ ఆడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అదే భూములనే కతం పట్టిస్తున్నాడు అని విమర్శించారు.సాక్షాత్తు జాతీయ పక్షే, జాతి సంపద అయిన యూనివర్శిటీ భూముల దోపిడీకి అడ్డం నిలిచి కాపాడే ప్రయత్నం చేస్తుంది.కానీ, ఆ నెమళ్లను సైతం రేవంత్ రెడ్డి తమ బోల్డోజర్ల కింద తొక్కి కిరాతకంగా హత్య చేస్తున్నట్టు అనుమానంగా ఉంది.తన భూ దాహం వల్ల ఉన్న ఊరులో చీకొట్టించుకున్నా సిగ్గు రాకపోతే ఇంకేం లాభం. ఇప్పుడు పిల్లలు చదువుకునే యూనివర్శిటీ భూముల మీద పడ్డాడు.విద్యా వ్యవస్థను ఉద్ధరిస్తా అని ఉద్దేర ముచ్చట్లు చెప్పి, రేపు అన్ని విద్యాలయాలను అమ్మేసే కుట్రకు తెర లేపాడు.అందులో భాగంగానే ఉస్మానియా యూనివర్శిటీలో రోజుకో దొంగ సర్క్యులర్ జారీ చేస్తూ, ప్రశ్నించే వాళ్ళకు స్థానం లేకుండా చెయ్యాలని చూస్తున్నాడు.ఇప్పుడు గుట్టుచప్పుడు కాకుండా హెచ్ సీ యు భూములను అమ్మేసే పన్నాగం పన్నుతున్నారు.సిగ్గులేదా జీడిగింజ అని అంటే నల్లగా ఉన్నా నాకేం సిగ్గు అన్నట్టు, సాక్షాత్తు ముఖ్యమంత్రి కుర్చీలో ఉండి, రియల్ ఎస్టేట్ బిజినెస్ మెన్ గా వ్యవహరిస్తున్నాడు. ఇది దేశ భవిష్యత్ కు సంబంధించిన విషయం, విశ్వవిద్యాలయాలు దేశ భవిష్యత్ నిర్మాణ కర్మాగారాలు. మేధావులను బుద్ధిజీవులను తయారు చేసి దేశానికి అందించే గొప్ప సంస్కార కేంద్రాలు విశ్వవిద్యాలయాలు. అలాంటి విద్యాలయాల జోలికి పోయి తన పతనం తానే కొనితెచ్చుకుంటున్నాడు.రాహుల్ గాంధీ దీనిపై తక్షణమే స్పందించాలి. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా ఎమర్జెన్సీ పాలన తేవడమే మీ లక్ష్యమా చెప్పాలి.130 కోట్ల భారతీయుల ఆత్మ గౌరవ ప్రతీక ఆయిన జాతీయ పక్షి నెమలిని చంపడం దారుణం. రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి. తక్షణమే రాజీనామా చెయ్యాలి.భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి భారత జాతీయ ఔన్నత్యాన్ని, భారత దేశ సమగ్రతను కాపాడుతానని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి సాక్షాత్తు 130 కోట్ల ప్రజల ఆత్మగౌరవ ప్రతికైన జాతీయ పక్షి నెమలిని అత్యంత క్రూరంగా అర్ధరాత్రిలు అధికారికంగా హత్యలు చేయడం అత్యంత పాశవికం. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యం. సమైక్య పాలనలో సైతం, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో లేని నిర్బంధాలను కేవలం 15 నెలల పాలనలో ఉస్మానియాలో విద్యార్థి సంఘాలు అడుగుపెట్టకూడదని సభలు సమావేశాలకు అనుమతి తప్పనిసరి అని ఎమర్జెన్సీని పోలిన నిబంధనలు తీసుకొచ్చారు.తెలంగాణ యూనివర్శిటీ భూముల దోపిడీ, నెమళ్ళ హత్య విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సీనియర్ ఐపీఎస్ అధికారి, సిట్టింగ్ జడ్జి తో



స్వతంత్ర్య విచారణ జరిపించాలి అని అన్నారు.భారత దేశానికి ప్రధాని కావాలని కళలు కంటున్న రాహుల్ గాంధీ జాతీయ పక్షి హింస విషయంలో, యూనివర్శిటీ భూముల అంశంలో స్పందించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల

# హుజూరాబాద్ వార్త

## ఉగాది కానుకగా సన్న బియ్యం ప్రారంభం.

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

*శాయంపేట,మార్చి 31, (ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని రేషన్ డీలర్ సింగరకొండ



రమేష్ గుప్తకు షాపు నెం.19 వద్ద ఉగాది కానుకగా సన్న బియ్యం పంపిణీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దారిద్రరేఖకు దిగువనఉన్న పేదలకు ఆహార భద్రత కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ అమలులోకి తెచ్చిందని అన్నారు.దొడ్డు బియ్యం తినేందుకు ప్రజలు అనాసక్తత కనపరచడంతో పాటు దళారులకు అమ్ముకోవడం వలన పక్కదారి పడుతున్నాయని పేర్కొన్నారు. వీటన్నింటిని అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకానికి నిర్ణయం తీసుకుందని తెలిపారు. అర్హులందరికి నూతన రేషన్ కార్డులు అందజేస్తామని సూచించారు.అనంతరం 32 మంది సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.10,63,500 ల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి ప్రైవేటు, కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కె. నారాయణ,శాయంపేట ఎమ్మార్వో కె. సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### హెచ్ సి యు విద్యార్థులపై లాఠి చార్జి అక్రమ అరెస్టులు చేసి కేసులు మోపడం అ ప్రజాస్వామీకం

*మార్చి 31, ప్రభాతవార్త బాలసముద్రం :*

సోమవారం పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను పి డి ఎస్ యు నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ భారతదేశం గర్వించే విధంగా ఎంతోమంది మేధావులను అందించినట్టు వంటి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాల భూమిని అమ్మకానికి వేలం వెయ్యడం అంటే యూనివర్సిటీల పతనాన్ని కోరుకున్నట్టే అని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. యూనివర్సిటీ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా వేలం వేస్తుంటే భూములను రక్షించుకోవడానికి హెచ్ సి యు విద్యార్థులు శాంతియుతంగా పోరాటం చేస్తున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తూ పోలీస్ బలగాలతో అమ్మాయిలని కూడ చూడకుండా వారిపై లాఠీ చార్జీలు చేస్తూ ఇష్టమున్నట్టు వ్యవహరిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ ఏడో గ్యారంటీ కింద ఇచ్చిన ప్రజాస్వామ్యం హామీ సిగ్గుపడే విధంగా ఉందని, విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేసి వారిపై కేసు మోపుతున్నారని అన్నారు. యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచనను తక్షణమే విరమించుకొని అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేసి వారిపై మోపిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.



లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యు దశలవారీగా ఉద్యమాలను చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు .

# ఉగాది నూతన ఆరంభానికి సంకేతం

**-బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి**

**-లింగాపూర్‌లో ఉగాది పర్వదిన వేడుకలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఉగాది నూతన ఆరంభానికి సంకేతమని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యా రాణి అన్నారు. విశ్వావాసు నామ నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కందుల సంధ్యారాణి ఉగాది పండుగ ప్రత్యేకతలను వివరించి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పండుగ మన సంస్కృతిని ప్రతిబింబిస్తూ, భవిష్యత్‌పై ఆశావాద దృక్పథాన్ని కలిగిస్తుందన్నారు. ఈ సంవత్సరంలో అందరికీ శాంతి, సమృద్ధి, సౌభాగ్యం కలగాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. పండుగను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నారాయణ శర్మ అయ్యగారితో పంచాంగం చెప్పించారు. గ్రామస్తులు ఉగాది పచ్చడి సేవించి అనంతరం ఒకరికొకరు పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# రెడ్డి కులబాంధవులు ఐకమత్యంగా ఉండాలి

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ - రెడ్డి సంఘ భవనంలో ఉగాది పర్వదిన వేడుకలు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



రెడ్డి కులబాంధవులు ఐకమత్యంగా ఉండాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. కాలనీలోని రెడ్డి సంఘం భవన ఆవరణలో ఆదివారం రాత్రి విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగుండం ప్రజలకు, రెడ్డి కుల బాంధవులందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. రెడ్డి కులంలో అనేక మంది ఆర్ధికంగా వెనుకబడిన వారు ఉన్నారని, అలాంటి వారిని గుర్తించి వారి కుటుంబానికి, ఉన్నత చదువులు చదివే పిల్లలకు సహాయ సహకారాలు అందించే విధంగా అందరూ కలిసి పని చేయాలని సూచించారు. రెడ్డి సంఘ భవనానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఆనంతరం మాజీ ఉద్యోగులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. తదనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆలరించాయి. ఈ సందర్భంగా కులబాంధవులు సహపంక్తి భోజనాలు చేశారు. పిన్నింటి రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులు గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రాసేనా రెడ్డి, పెండ్యాల కేశవ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాదిరెడ్డి రాంచంద్రారెడ్డి, మాజీ కార్పొరేటర్స్ మారెల్లి రాజిరెడ్డి సుశీలా, మందల కిషన్ రెడ్డి, సంఘం సభ్యులు చల్లా అశోక్ డ్డి, పోగుల వీరారెడ్డి, బండ రమేష్ రెడ్డి, మంద మహేందర్ రెడ్డి, హనుమండ్ల రమణా రెడ్డి, కూర నరేందర్రెడ్డి, బెల్లంకొండ విజేందర్ రెడ్డి, పిన్నింటి రాంరెడ్డి, మేకల రమణా రెడ్డి, మునిగాల విద్యాసాగర్ రెడ్డి, నల్ల మచ్చిరెడ్డి, చెరుకు ప్రభాకర్ రెడ్డి, పింగిళి కృష్ణారెడ్డి, కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, ఐరెడ్డి సంపత్ రెడ్డి, మారెల్లి రవీందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు కట్కూరి రత్నాకర్ రెడ్డి, చల్లా శ్రీధర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ముద్దసాని సంధ్యారెడ్డి, కార్యదర్శి సింగిరెడ్డి మంజుల, కార్యవర్గ సభ్యులు మంద మంజుల, పదిరె లత, తుమ్మేటి లత, కూర వనిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని బిజెపి జిల్లా నాయకుడు సామాజిక వేత్త, బిల్డర్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు . పట్టణంలోని స్థానిక కృష్ణ సాయి మందుల దుకాణం వద్ద ప్రవీణ్ కుమార్ సహకారంతో యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ప్రతి సోమవారం సంత జరుగుతుందని ఇక్కడికి రైతులు వచ్చి కూరగాయలు విక్రయిస్తారని వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు నిత్యవసర వస్తువులు, కూరగాయలు కొనుగోలు చేసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు రావడం జరుగుతుందని ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో చల్లటి మంచినీరును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్ల శ్రీనివాస్, కందుల కుమార్, తుమ్మ వెంకటేశం, శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

ప్రభాతవార్త ఎలిగేడు:



పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ఎలిగేడు దర్గాలు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ముస్లింల ఆచారం ప్రకారం వారి కుటుంబ సభ్యుల సమాధుల వద్ద కూడా ప్రత్యేక ప్రార్థనలు చేశారు మతసామరస్యానికి ప్రతికగా జరుపుకొని రంజాన్ పండుగ ప్రార్థనలు ఎలిగేడు మాజీ ఉపసర్పంచి కె వెంకటేశ్వరరావు మాజీ సర్ప ంచి మండిగ రాజనర్సయ్య బుర్ల సత్యం శ్రీనివాసరావులు ఈదు వద్దకు వెళ్లి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి అలాయి బలాయి తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎలిగేడు మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్ రహీం లతోపాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## పవిత్ర రంజాన్ పండుగ వేడుకలు

**-ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై, నాయకులు**

ఓదెల ప్రభాతవార్త:

పవిత్ర రంజాన్ పండుగ వేడుకలను పురస్కరించుకొని ఓదెల మండలంలోని పోత్క పల్లి అలాగే ఓదెల మండల కేంద్రంలో ని ఈద్గా ,దర్గాలలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకొనే రంజాన్ పండుగ కార్యక్రమంలో పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజన్న కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు సిరి శెట్టి రాహుల్ ,రెడ్డి రజనీకాంత్ వంగ శ్రీనివాస్ నాతో పాటు ఇతర నాయకులు ఈదుగా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులను అలాయి బలాయి తీసుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపినారు.



# పెద్దపల్లి వార్త

## పదవీ విరమణ పొందిన ఉద్యోగికి సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో టింబర్ మెన్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఉద్యోగి తాటికొండ లింగయ్యకు గని ఆవరణలో సోమవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గని అధికారులు, తోటి ఉద్యోగులుకు పదవీ విరమణ పొందిన తాటికొండ లింగయ్యకు శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గని మెనేజర్ రవి కిరణ్ మాట్లాడుతూ తాటికొండ లింగయ్య సింగరేణిలో వివిధ హోదాలలో 39 సంవత్సరాలు విధులు నిర్వహించి, అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి పదవీ విరమణ పొందడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, రక్షణ అధికారి రామ్ కుమార్, డివైపిఎం శ్యామ్ ప్రసాద్, జిఎం కమిటీ సభ్యులు మామిడి మహేందర్, ఫిట్ సెక్రెటరీ బొంత రాజు తదితరులున్నారు.

## చెన్నూరు ఎమ్మెల్యేకు గౌడ సంఘం ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి సోమవారం సందర్శించారు. ఈ నెల 2, 3, 4న జరగనున్న శ్రీ రేణుకా దేవి ఎల్లమ్మ తల్లి దేవాలయం ప్రతిష్టాపనకు ఆహ్వానిస్తూ గోదావరిఖని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మెరుగు హనుమంతు గౌడ్, బాలసాని స్వామి గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, సిరిశెట్టి తిరుపతి గౌడ్, బెందే నాగభూషణం గౌడ్, పొన్నం ఆంజనేయులు గౌడ్, మోడం సురేందర్ గౌడ్, నేరెళ్ళ భీమయ్య గౌడ్, కదిరే సత్తయ్య గౌడ్, పిడిపల్లి రామూర్తి, వంగ లక్ష్మీ మ్రపతి గౌడ్, సివిఆర్ కుమార్ గౌడ్, గున్నాల శ్రీధర్ గౌడ్, పెరుమాళ్ళ శ్రీనివాస్ గౌడ్, ఐరేనీ యాదగిరి, నాగుల రమేష్ గౌడ్, వి.జనార్దన్ గౌడ్, మద్ది శ్రీనివాస గౌడ్, వేరుకొండ ప్రవీణ్ గౌడ్, గాజుల శ్రీనివాస్ గౌడ్, మధు గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక నీరుకుల్ల రోడ్డులో గల ఈద్‌గా వద్ద ముస్లింలు ఉదయాన్నే అక్కడికి చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, అమీరిశెట్టి రాజలింగం, తిరుపతి, ప్రభాకర్ తదితరులు ఈద్ గా వద్దకు చేరుకొని ముస్లిం లకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి అలాయ్ బలాయ్ తీసుకున్నారు.

## చొప్పదండి వార్త

# పేదల కడుపు నింపడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్రంలోని పేద నిరుపేదల ప్రజల కడుపు నింపడమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ మేరకు ఆయన మాటా ్లడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలు దొడ్డు బియ్యం తినకుండా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్వయంగా తెలుసుకొని అర్హులైన వారికి తప్పకుండా సన్నబియ్యం అందించాలని లక్ష్యంతోనే పౌరసరఫరాల శాఖ నుండి సన్నబియాన్ని నేటి నుండి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు దీనివల్ల రాష్ట్రంలోని ప్రజలందరూ మూడు పూటలు కడుపునిండా భోజనం చేసే అవకాశం ఉంటుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వివరించాలని సూచించారు మహిళలకు ఉచిత బస్సు ఉచిత కరెంటు రైతు రుణమాఫీ సన్న బియ్యం తదితర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకెళ్లాలని సూచించారు నేడు సన్నబియ్యం పంపిణీలో పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

# దుర్గామాత ఆలయం సమీపంలో బోరు

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని దుర్గామాత ఆలయం, సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద భక్తుల సౌకర్యం కోసం బోరుబావిని వేశారు ఈ మేరకు దుర్గామాత ఆలయ కమిటీ సమ్మక్క సారలమ్మ ఆలయ ఉత్సవ కమిటీ శాసనసభ్యులు మేడిపల్లి సత్యమును బోరుబావి మంజూరు చేయాలని కోరగానే ఆయన స్పందించి బోర్ బావి మంజూరు చేసి వేయించారని కార్య నిర్వాహకులు చీకట లచ్చయ్య తెలిపారు ఈ మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గుర్రం నీరజ పట్టణ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిజానపురం చందు మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ జిల్లా నాయకులు గుర్రం రమేష్ గౌడ్, మావురం రాములు దూస కైలాసం



తదితరులు భూమి పూజ చేసి బోరుబావిని ప్రారంభించారు ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ ఆలయ ఉత్సవ కమిటీ దుర్గామాత కమిటీ నాయకులు చొప్పదండిశాసనసభ్యులు మెడిపల్లి సత్యం కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు


# ఘనంగా రంజాన్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని కొత్త ఈద్గాహ్ వద్ద ముస్లిం సహోదరులు ఈద్ ఉల్ ఫిత్ర్ రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు ఈ వేడుకలు మస్జిద్ అక్సా ఇంతేజామి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముస్లిం మత గురువు హాఫిజ్ ముసద్దిక్ అహ్మద్ ఈద్గాహ్ లో రంజాన్ గొప్పదనం గురించి ప్రసంగించారు తర్వాత ప్రార్థనలు నిర్వహించారు కేంద్రం ప్రవేశపెట్టిన వాక్ఫ్ నల్ల చట్టం కి వ్యతిరేకగా ఈద్గాహ్ కి హాజరైన ప్రతి ముస్లిం నలుపు రంగు రిబ్బన్ తమ కుడి చేతికి కట్టుకొని నిరసన తెలుపుతూ నమాజ్ చదివారు. ఈ వేడుకలలో అధ్యక్షులు మహమ్మద్ షాదుల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అస్గర్అలీ, మహమ్మద్ వలి కోశాధికారి మహమ్మద్ నాసర్ ఎంఎ జలీల్మోజిన్ బాసూ మియాసంయుక్త కార్యదర్శి మహమ్మద్ ముస్తఫా మహమ్మద్ శంషుద్దీన్, మహమ్మద్ ఫయాజ్ ముస్లిం యువకులుచొప్పదండి మండల ముస్లిం లు పాల్గొని వేడుకలను విజయవంతం చేసారు

# వక్ఫ్ సవరణ బిల్లుఖి కు వ్యతిరేకంగా ముస్లింల నిరసన



చొప్పదండి ప్రభాతవార్త,

కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని జామా మస్జిద్ అధ్యక్షుడు అభిద్ అలీ డిమాండ్ చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచనలతో సోమవారం చొప్పదండి పట్టణం లోని పాత ఈద్గా వద్ద ప్రార్థనల అనంతరం వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతి రేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లుకు వ్యతిరేకంగా సోమవారం నల్ల బ్యాడ్జి లతో శాంతియుత ప్రదర్శన నిర్వహించమని, ఈ కార్యక్రమంలో ఉలేమాలు, మత పెద్దలు, ముస్లిం సమాజానికి చెందిన వారు పాల్గొన్నారు, సెక్యులర్ భావాలు కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు మద్దతు ఇస్తారని, పార్లమెంటు ఉభయసభల్లో కూడా కాంగ్రెస్ వ్యతిరేకంగా ఓటు వేస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మత పెద్దలు పాల్గొన్నారు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్మీలో ఉద్యోగం సాధించిన యువకునికి సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోనిభూపాలపట్నం గ్రామానికి చెందిన వెనువెంక మాధవి బాబు దంపతుల కుమారుడుశాత్విక్ ఆర్మీ లో జాబ్ సంపాదించిన సందర్భంగా మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలుమునిగాల విజయ చందు గౌడ్ ఆధ్వర్యంలో శాత్విక్ ఘనంగా సన్మానించారు జన్మనిచ్చిన తల్లితండ్రి తల్లిదండ్రులకు కూడా సన్మానం చేసి వారి పెంపకాన్ని అభి నందించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు ఏలేటి తిరుపతి రెడ్డి. తోడేటి డేవిడ్.. మాజీ ఉపసర్పంచ్ కిట్టు గౌడ్. బత్తిని రంజిత్.పులి పర్శి..గొల్లపల్లి నరేష్.. పులి తిరుపతి.. మునిగాల శ్రీనివాస్..కొండ వెంకటేష్..దాడి శ్రీనివాస్.. శనిగరం శ్రీనివాస్.. నాంపల్లి మల్లేష్.. బత్తిని ప్రభాకర్.. కొండ రాము.. కెళ్లేటి శ్రవణ్.. మునిగాల అనిల్ తదితరులుపాల్గొన్నారు

# రంజాన్ సందర్భంగా మజ్జిగ పంపిణీ


చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని ఈద్గా మైదానం వద్ద రంజాన్ ప్రార్థనలకు వచ్చిన ముస్లిం లకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేయూత వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మత సామరస్యతకు ప్రతీకగా నిలిచారు. రంజాన్ సందర్భంగా ఈద్గాలో ప్రముఖులను కలిసిన అలై బలై చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిట్ట కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, ఎలిగేటి చంద్రశేఖర్, చిట్యాల శ్రీకాంత్ రామగిరి శివకృష్ణ, పిట్టల మహేష్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# నల్లటి కండువాలతో నిరసన

చిట్యాల, మార్చి 31, ప్రభాతవార్త



రంజాన్ పండగ సందర్భంగా చిట్యాలలోని ఈద్గా వద్ద ముస్లింలంతా ప్రార్థనలు చేసిన అనంతరం కేంద్ర ప్రభుత్వం తీసుకవస్తున్న వక్స్ బోర్డు రద్దు బిల్లుకు వ్యతిరేకంగా మెడలో నల్ల కండువాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వక్స్ బోర్డ్ రద్దు బిల్లును వెంటనే ఉప సంహ రించు కోవాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మాజీ సభ్యుడుఇబ్రహీం, అజార్, ఫరీద్, మోలానా, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# కొట్టే అశోక్ ను పరామర్శించిన సత్య ప్రసన్నారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త,



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొట్టి అశోక్ మల్లయ్య గత కొద్ది రోజుల కిందట మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా శాఖ అధ్యక్షు రాలు కర్ర సత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి పరామర్శించారు ఈ మేరకు వారి కుటుంబ సభ్యులకు మన ధైర్యాన్ని కల్పించారు మల్లయ మృతి పట్ల సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగాగౌడ్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప పాల్గొన్నారు

# ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిసిన కాంట్రాక్టర్

**చండూరు,31మార్చి,ప్రభాతవార్త:** నూతనంగా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఎన్నికైన మునుగోడు ముద్దుబిడ్డ, కామ్రేడ్ నెల్లికంటి సత్యంను ఆయన నివాసంలో సోమవారం కాంట్రాక్టర్ కర్నాటి సైదులు, సామాజిక కార్యకర్త కొమ్ము గణేష్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

**చిట్యాల, మార్చి 31, ప్రభాతవార్త** రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక ఈద్గా వద్ద ముస్లింలకు పలు పార్టీల నాయకులు కలిసి పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కోనేటి కృష్ణ, సిపిఎం నాయకులు జిట్ట నగేష్, శీలా రాజయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, ఆగు అశోక్ ఉన్నారు.

# రైతన్న సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- కొండ మైసమ్మ జాతరలో పాల్గొన్న ప్రభుత్వ విప్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

రైతన్న సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కొనరావుపేట మండల కేంద్రంలో జరిగిన కొండ మైసమ్మ జాతరలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండ మైసమ్మ జాతర కమిటీ మెంబర్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గ్రామంలో పంటలు సమృద్ధి పండాలని గ్రామ దేవతలకు పూజలు చేయడం పూర్వీకుల ఆనవాయితీగా వస్తుందని, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సెస్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు మాందాల లింబయ్య, ప్రభాకర్ రెడ్డి, బాశెట్టి నాగరాజు,



వెంకన్న, వల్య నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గొట్టె రుక్మిణి, చందనగిరి గోపాల్, నందు గౌడ్, కొండ మైసమ్మ కమిటీ నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

# వేములవాడలో వీధి విక్రయ మార్కెట్ జోన్ నిర్మాణాలు చేపడుతున్నాం

**- ప్రజలు, విక్రయేతలకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు - జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తాం- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రజలు, విక్రయేతలకు సౌకర్యంగా ఉండేలా వేములవాడలో వీధి విక్రయ మార్కెట్ జోన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలో 80లక్షల రూపాయలతో నిర్మించనున్న వీధి విక్రయ మార్కెట్ జోన్ పనులకు, 56 లక్షల 50వేల రూపాయలతో పట్టణంలోని 11, 12 వార్డుల్లో నిర్మించనున్న సిసి రోడ్లు, సిసి డ్రైనేజీలు నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు అందుబాటులోకి బైపాస్ రోడ్డులో కూరగాయల మార్కెట్ రూ.80లక్షలతో 68 కూరగాయల స్టాల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతో ప్రజలు, మార్కెట్‌లో కూరగాయలు విక్రయిస్తున్న వారి కోరిక మేరకు నూతన నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు. ఎండాకాలం, వర్షాకాలం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉన్న విధంగా స్టాల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వేములవాడలో పెరుగుతున్న జానాభాకు అనుగుణంగా పట్టణాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఇందులో భాగం గానే ప్రజల అవసరాలకు అనుగుణంగా దుకాణ సముదా యాలు, మార్కెట్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రూ.56లక్షలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్‌ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో ఉన్న 28 వార్డుల్లో ప్రతి వార్డులో రూ.10లక్షలతో కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు. వేములవాడ పట్టణ ప్రజలతోపాటు రాజన్న భక్తులు సుదీర్ఘంగా ఎదురు చూస్తున్న మూడో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. భూసేకరణకు రూ.6కోట్ల నిధులు కేటాయించి కాంట్రాక్టర్లను ఒప్పించి పనులు ప్రారంభించామని తెలిపారు. రూ.47 కోట్లతో రోడ్డు వెడల్పు చేయబోతున్నామని వివరించారు. రూ.76కోట్లతో రాజన్న ఆలయ విస్తీర్ణకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని వెల్లడించారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు. వేములవాడ పట్టణానికి కొత్త శోభను తీసుకు రావడానికి కృషి చేస్తున్నానని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, అలాగే జిల్లా ఇన్‌ఛార్జి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మన ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. వేములవాడ పట్టణంలో జంక్షన్ అభివృద్ధికి కృషి చేస్తానని, అంబేద్కర్ చౌరస్తా వద్ద కొత్త శోభ సంతరించుకునేలా నూతన పార్క్ నిర్మాణం చేపట్టామని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని త్వరలోనే ఆవిష్కరిం చబోతున్నామని, మూలవాగులో గుడి చెరువులో మురుగు నీరు కలవకుండా ఇప్పటికే పనులు ప్రారంభించామని గుర్తు చేశారు. రూ.1కోటి 50లక్షలతో బస్తీ దవాఖానా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, 80లక్షలతో తిప్పాపూర్ వెళ్లే రోడ్డుకు ట్రాక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమ, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులున్నారు.

# కొండ మైసమ్మ జాతరను దర్శించుకున్న చల్మెడ

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండల కేంద్రంలో సోమవారం జరిగిన కొండ మైసమ్మ జాతరను బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి లక్ష్మీనరసింహా రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు తీసి, మొక్కులు



చెల్లించుకున్నారు. ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గోవు పరశురాములు, మాజీ ఎంపిపి శంకర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు శివ తేజ, గొట్టె లక్ష్మణ్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

*కాటారం, మార్చి 31, ప్రభాతవార్త*

కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ ఎంపీటీసీ బోడ మమత తండ్రి, భీముని సత్తక్క , అడ్డూరి రాజేశ్వరి, కోరుకొప్పుల సమ్మక్క కుటుంబ సభ్యులను ఆదివారంరాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ



ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, భూపెల్లి రాజు, చీర్ల తిరుపతి రెడ్డి, ఉన్నారు.




## మండలంలో రంజాన్ పండుగ వేడుకలు

చందుర్తి మార్చి 31 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో రంజాన్ పండుగ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి, రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు, నూతన దుస్తులు ధరించి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు, ప్రార్థనల అ నంతరం ఒకరికొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు,నెల రోజులపాటు పవిత్రతతో ఉండి ఉపవాస దీక్షలు విడిచారు, అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో ముస్లింలకు సలీం, హైమద్, అజీమ్, ఇస్మాయిల్, కరీం నాయకులు తిప్పని శ్రీనివాస్, చిలుక పెంటయ్య, మార్త సత్తయ్య,బత్తుల కమలాకర్ పులి సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల విక్రయానికి ముఖ్యమంత్రి పన్నాగం

**బీఆర్ఎస్ నాయకులు ఈర్లపల్లి రాజు**

చందుర్తి మార్చి 31 ప్రభాతవార్త:



హైదరాబాద్ లో సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పన్నాగం రూపొందించాడని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు ఈర్లపల్లి రాజు అన్నారు, సోమవారం ఆయన మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీకి సంబందించిన 400 ఎకరాల భూములను వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్‌సియు విద్యార్థులపై విచక్షణ రహితంగా పోలీసు జరిపిన లాఠీ చార్జిని తీవ్రంగా ఖండించారు, రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు అంటే భయమని ఉగాది పండుగ రోజున విద్యార్థులను అరెస్టు చేయడం అరాచకం అన్నారు. ఉగాది పండుగ రోజున విద్యార్థులపై పోలీసులు దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఇచ్చిన గిఫ్ట్ అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును బలి తీసుకొని 400 ఎకరాలు అమ్మేందుకు ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు విద్యార్థుల గలాన్ని అణిచివేసేందుకు ప్రభుత్వం చూస్తుందన్నారు, ప్రశ్నించే గొంతులను అణగదొక్కడమే కాంగ్రెస్ విధానమా అని ప్రశ్నించారు. యూనివర్సిటీల భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు, లేనిచో విద్యార్థులచే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు.

## దైనందిన జీవనంలో క్రీడలు అవసరం

వేములవాడ, ప్రభాతవార్త.

దైనందిన జీవనంలో క్రీడలు అవసరమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో రాజన్న ప్రీమియర్ లీగ్ సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై టాస్ వేసి, ముందుగా బ్యాటింగ్ చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పని కారణంగా ఒత్తిళ్లకు గురవుతామని, క్రీడలు ద్వారా ఒత్తిళ్ల నుంచి ఉపశమనం పొందిన, శారీరకంగా, మానసికంగా దృఢంగా అవుతామని అన్నారు.



# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

కాటారం, మార్చి 31, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలను నిర్వహించుకున్నారు సమీపంలోని ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకుడు పాల్గొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పలువురు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు మాట్లాడుతూ..రంజాన్ ముస్లింలకు పవిత్ర మాసం అని అన్నారు. ఇస్లాం మతంలోని 12 నెలల్లో తొమ్మిదో నెల పేరే రంజాన్ అని తెలిపారు. ఈ పండుగనే ఈదుల్‌ఫితర్గా వ్యవహరిస్తారని తెలిపారు. ఇస్లాం ధర్మంలో ప్రధానంగా ఐదు సిద్ధాంతాలున్నాయని అన్నారు. ఈమాన్ లేదా తౌహీద్ (అల్లా ఒక్కడే అని విశ్వసించడం), నమాజ్ (ప్రతి రోజూ ఐదు పూటలా నమాజ్ చేయడం), రోజా (రంజాన్ నెలంతా ఉపవాసం ఉండడం), జకాత్ (సంపాదనలో రెండున్నర శాతం దానం చేయడం), హాజ్ (పవిత్ర మక్కా, మదీనా సందర్శించడం) అన్నారు. ఐదు సిద్ధాంతాల్లో మూడోది (రోజా) ప్రస్తుత మాసంలో నెరవేరుతుందన్నారు.

# పుల్లూరి నాగేశ్వర్ కు రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం

కాటారం, మార్చి 31, ప్రభాతవార్త

కాటారం వాసి, కవి, రచయిత, గాయకులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కాటారంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో శిక్షకులుగా పనిచేస్తున్న కవి, రచయిత, గాయకులు పుల్లూరి నాగేశ్వర్ కి శ్రీ వివేకానంద సేవ సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారు సంగీత సాహిత్య ఆధ్యాత్మిక రంగంలో విషిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కారం 2025 ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్రేందంలోని పుష్ప గ్రాండ్ పంక్షన్ హాల్ జరిగిన ఉగాది పురస్కార వేడుకల్లో ప్రధానం చేయడం జరిగిందని ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు వారిని అభినందించడం జరిగిందని తెలిపారు. ఈ సత్ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఎస్ ఎస్ ఆర్ విద్యాసంస్థలు ఓరుగల్లు అధినేత నాయినేని సంపత్ రావు , చలనచిత్ర హాస్య నటుడు ఆర్ ఎస్ నందా, శ్రీ వివేకానంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత, తెలుగు అధ్యాపకులు కొలుగూరి సంజీవరావు, సాహితీ మిత్రులు, ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని, పురస్కారం అందించిన నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు అవార్డు గ్రహీత పుల్లూరి నాగేశ్వర్ తెలియజేశారు.

# ఇసుక, బొగ్గు లారీలతో ఇబ్బంది పడుతున్నాం

## - పినపాక ఎమ్మెల్యే పాయంకు రాజుపేట గ్రామస్తుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి31 ః

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజేపేట గ్రామస్తులు సోమవారం కలిశారు. ప్రతిరోజు ఇసుక, బొగ్గు లారీలు సుమారు 700వరకు గ్రామం మీదుగా వచ్చివెళుతుండడంతో దుమ్మూధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రాజుపేట గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, రాజుపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

చిన్నగూడూరు,మార్చి31,ప్రభాతవార్త



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల ముస్లిం సొదరులు ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఒకరినినొకరు ఆలింగనం చేస్తుకొన ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను గ్రామానికి చెందిన ముస్లిం సొదరులు కలువగా వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయూబ్, ఖలీల్, మహ్మద్ జబ్బార్, రాంసింగ్, కొమరెల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న కారును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

## - ఎఫ్ఐఆర్ నమోదు

## -ఎస్ఐ వీరభద్ర రావు

కమలాపూర్, ప్రభాత వార్త:

సిరిసిల్ల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సుల్తాన్ ఎల్లయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి రామప్ప దేవాలయానికి వెళ్తుండగా ఉప్పల్ రైల్వే బ్రిడ్జి వద్ద కారు ఆపి రామప్ప కు దారి అడుగుతున్న క్రమంలో హుజురాబాద్ నుండి పరకాల వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్ వెనుక నుండి వచ్చి వారి కారును ఢీ కొట్టిందని ఆయన ఫిర్యాదు చేశారు. ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఆర్టీసీ డ్రైవర్ రేగొండ మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన మంతెన శ్రీకాంత్ పై ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేసినట్లు కమలాపూర్ ఎస్ఐ వీరభద్ర రావు తెలిపారు.

# ప్రధాన రహదారిపై వెలుగని వీది దీపాలు

చెన్నారావుపేట, మార్చి 31, ప్రభాతవార్త

ప్రధాన రహదారిపై వీది దీపాలు వెలుగక పోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్న దుస్థితి చెన్నారావుపేట మండల కేంద్రంలో నెలకొంది. చెన్నారావుపేట మీదుగా వెళుతున్న నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారి ఎక్కువ రాకపోకలతో రద్దీగా ఉంటుంది. అంతేగాక ఇదే దారిపై తెల్లవారుజామున పలువురు పాదాచారులు వెళుతుంటారు. గత కొద్ది రోజులుగా రహదారిపై వీది దీపాలు లేకపోవడంతో చీకట్లు అలుముకున్నాయని స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటికే కుక్కలు, కోతుల బెడద ఎక్కువగా ఉందంటున్నారు. దీనికి తోడు రాత్రి పూట వీది దీపాలు లేకపోవడంతో రాత్రిపూట బయటికి వెళ్లాలంటేనే వారు ఆందోళనకు గురువుతున్నారు. అలాగే మండల కేంద్రం నుండి అక్కల్‌చెడ గ్రామ శివారు. కట్టయ్యపల్లి మీదుగా వెళ్లే ఉప్పరపల్లి రోడ్డు ప్రధాని రహదారిలో సైతం వీది దీపాలు వెలుగడం లేదంటున్నారు. వీది దీపాలు లేక ఇబ్బంది పడుతున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఆయా గ్రామ పంచాయతీలు కాని, సంబంధిత అధికారులు కాని స్పందించి వీది దీపాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అలరించిన యక్షగాన కళాకారులు

నల్లబెల్లి, మార్చి 31, ప్రభాతవార్త

అంతరించి పోతున్న కులవృత్తులు, హరికథ యక్షగాన కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ చిందు యక్షగాన కళాకారులు చేసిన నృత్యాలు నాటికలు, పలువురిని అలరించాయి. మండలంలోని నారక్కపేట గ్రామంలో పురగిరి క్షత్రీయ పెరుక సంఘం ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సర వేడుకలతో పాటు సోమవారం నూతన ఒరవడి(కొత్తసాలు) సందర్భంగా చిందు యక్షగాన కళాకారులతో పల్లెసుద్దులు, పురాణ గాథలు, రామాయణ మహాభారతం లాంటి సుక్తులతో కూడిన కార్యక్రమాన్ని చేపట్టారు. చిందు యక్షగాన కళాకారులు చేసిన నృత్యాలు, నాటికలు, కథలు పలువురిని అలరించాయి. ఈ నేపథ్యంలో అంతరించిపోతున్న భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు సంబందించిన కళలపై కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. మన కళలు, మన సంస్కృతులను అంతరించి పోకుండా రాభోయే తరాళకు ఆస్తులుగా ఇవ్వాలని వారు కోరడంతో పాటు ఇలాంటి కళలను కాపాడుకునేందుకు అందరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పురగిరి క్షత్రీయ పెరుక సంఘం కుటుంబాలతో పాటు గ్రామస్తులు, వివిధ కులాలు, సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట దగ్ధం

నెక్కొండ, మార్చి 31, ప్రభాతవార్త



విద్యుత్‌సాట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట దగ్ధమైన సంఘటన మండలంలోని అలంకానిపేట గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మధ్యాహ్నం సమయంలో సుడిగాలి రావడంతో ఎల్‌టిలైన్, త్రిఫేస్ లైను గాలికి తాకి మంటలు చలరేగడంతో చిన్నాల ఐలయ్య అనే రైతు మొక్కజొన్న చేను పూర్తిగా దగ్ధమైందన్నారు. దీంతో రైతుకు రూ.1లక్ష30వేల పంట నష్టం వాటిల్లినట్లు బాదిత రైతు వాపోయాడు. నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, మాజీ సర్పంచ్ మాదాసు రవి ప్రభుత్వాన్ని కోరారు.




# ముత్తారంలో ఘనంగా రంజాన్ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలో రంజాన్ పర్వదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఉదయాన్నే ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం పెద్దలు రంజాన్ విశిష్టతను వివరించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సంక్షేమానికి, అభున్నతికి కట్టుబడి పని చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# ఉగాది పురస్కారం అందుకున్న నర్ర సతీష్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన నర్ర సతీష్ యాదవ్ కళా రంగం నుంచి ఉగాది పురస్కారం అందుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని అఖిల భారత యాదవ కమిటీ ఆధ్వర్యంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాష్ట్ర యాదవ నాయకులు, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో అవార్డు ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళా రంగం నుంచి ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన నర్ర సతీష్ యాదవ్‌కు యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ యాదవ్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం అవార్డు అందజేశారు. తనను ఈ అవార్డు ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ యాదవ్, జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, మారం తిరుపతిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉగాది పురస్కారం అవార్డు అందుకున్న నర్ర సతీష్ యాదవ్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

# ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం

ముత్తారం, ప్రభాతవార్త:



ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమని పలువురు వక్తలు అన్నారు. విద్యుత్ శాఖ ముత్తారం పరిధిలో ఎస్ఎల్ఐగా విధులు నిర్వహించిన ఎం.మల్లేశం సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు తోటి ఉద్యోగులు శాలువా కప్పి, పూలమాలలు, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటి ఉద్యోగులు పాల్గొన్నారు.

# వైభవంగా గుండు మల్లన్న స్వామి ఉత్సవాలు

## దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి

గొల్లపల్లి ప్రభాతవార్త:

మండలంలోని తిరుమలాపూర్ పిడి గ్రామంలో స్వయంభు గా వెలిసిన గుండు మల్లన్న స్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం మల్లన్న స్వామికి పట్నాలు వేసి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పించారు. స్వామివారిని ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న గుండు మల్లన్న స్వామి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆలయ ఆవరణలో పట్నం వేసి భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షి ణ చేసి స్వామివారికి బెల్లంతో తయారుచేసిన నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకున్నానన్నారు. అనంతరం గ్రామంలో రైతులు ఏర్పాటు చేసుకున్న రైతు పరస్పర సహాయ సహకార సంఘ భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించగా పోటీలలో పాల్గొనటానికి ఎడ్ల పనులు పెద్ద ఎత్తున తరలివచ్చాయి. తిరుమలపూర్ గ్రామానికి



చెందిన షేక్ హయాన్ మొదటి బహుమతి, ఆర్ వెంకటేష్ మందమర్రి రెండవ, మాదాసు వేంకటశివ చర్లపల్లి మూడవ బహుమతులు గెలుచుకున్నారు పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వ విప్‌కు ఆహ్వానం

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండలంలోని బొంకూర్, వెనుగుమట్ల గ్రామాల సరిహద్దులో నిర్వహించే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు. ఈనెల రెండవ తేదీ నుండి నాలుగో తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర, బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాలను ప్రభుత్వ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆవునూరి శ్రీధర్ ,ముల్కల శ్రీనివాస్, కనపర్తి శ్రీనివాసరావు, దేవానంది జలంధర్ ,కనపర్తి ప్రవీణ్ రావు, గొల్లపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# పదవీ విరమణ పొందిన వెటర్నరీ అధికారికి వీడ్కోలు

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని చిలువకోడూర్ గ్రామ పశు వైద్య సబ్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న లైవ్ స్టాక్ అధికారి మధుమోహన్ సోమవారం పదవి విరమణ పొందిన సందర్భంగా తోటి సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. 8 సంవత్సరాల క్రితం విధులలో చేరి చిల్వకోడూర్ పశువైద్య సబ్ సెంటర్ పరిధిలోని పలు గ్రామాల రైతులకు పశువులు, గొర్రెలు ,మేకలు ,కోళ్లు వివిధ జాతి పశువులకు సకాలంలో విశిష్ట పశు వైద్య సేవలు అందించి రైతుల మన్నలను పొందారని విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ సకాలంలో పశువులకు వైద్య సేవలు అందించినందుకు రైతుల, పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారుల మన్ననలు పొందారు. ఆయన శేష జీవితం ఆరోగ్యంగా ఉండాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి పూర్ణచందర్, కార్యదర్శి నాగేందర్ రెడ్డి, కోశాధికారి గణేష్, ఉపాధ్యక్షులు గరిగంటి రవి, రాష్ట్ర సెంట్రల్ అసోసియేషన్ సంఘ సభ్యులు ఎలిగేట్ రవీందర్ రాజ్ కుమార్, ఆనంద్ టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి ఆకాంక్షి ంచారు. సుదీర్ఘ సేవలకు వీడ్కోలు పలుకుతూ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా వ్యాళ్ల హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - అభిమానుల నుండి శుభాకాంక్షలు వెల్లువ

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని ముంజంపల్లి పలు గ్రామాల్లో విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, యువ నాయకులు, వ్యాళ్ల హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు స్వగ్రామంలో అంబరాన్ని తాకాయి అనంతరం అభిమానులు కేక్ కట్ చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు, వారి తల్లిదండ్రులు వ్యాళ్ల అన సూర్య రాంరెడ్డి, అభిమానుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు చరవాణిలో మాట్లాడుతూ, ప్రజలు తనపై చూపించిన అభిమానానికి సేవ కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ధర్మపురిలో రంజాన్ పండుగ వేడుకలు

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండగ వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా వద్ద ప్రార్థనలు జరిపారు. అనంతరం తీపి పంపకాలు చేస్తూ పరస్పరం పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాగే నిరుపేదలకు కొందరు డబ్బులు దానం చేశారు. ప్రభుత్వ విప్ , ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈద్గా వద్దకు వెళ్లి వారిని కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాచర్ల శంకర్ కుటుంబానికి 20వేల హార్దిక సహాయం

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్ర నివాసులైన రాచర్ల శంకర్ హైదరాబాదులో ఇటీవల మృతి చెందగా శంకర్ కుటుంబ సభ్యులను తోటి మిత్రులు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 20 వేల ఆర్థిక సహాయం అందజేసిన తోటి మిత్రులు ఈ ఆర్థిక సహాయం లో భాగస్వాములైన మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి తోపాటు ఈ కార్యక్రమంలో అల్లం సతీష్ దాసరి కోటి గుర్రాల శ్రీధర్ సూత్రాల శ్రావణ్ కుమార్ ముంజల మధు ఆవుల శ్రీధర్ శాతం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.






# అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ స్వీట్స్

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండల కేంద్రంలోని బ్రిలియంట్ విద్యా సంస్థల డైరెక్టర్ అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ సౌత్ ఇండియా మల్టిపుల్ ట్రెజరర్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ చీఫ్ అడ్వైజర్ జిల్లా 258 చార్టర్ గవర్నర్ సిరిపురం సుజాత సత్యనారాయణ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా నిన్న సాయంత్రం మజీద్ వద్ద అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా 258 రీజినల్ చైర్మన్ అలై తాళ్లపల్లి సురేందర్ గౌడ్, జోన్ చైర్మన్ అలై ఎలగందుల అశోక్, కార్యదర్శి అలై ఎలిగేటి మహేందర్, కోశాధికారి అలై తోడేటి మురళి గౌడ్, ఉపాధ్యక్షులు అలై బైరి చంద్రమోళి, అలై కందుల సతీష్, గౌరవ సభ్యులు అలై ఓదెల నరేష్, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి బాబా, గౌరవ అధ్యక్షుడు గౌస్ బాబా, ముజాయుద్దీన్, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వైభవంగా రామలింగేశ్వర స్వామి రథోత్సవం

## పోలీసుల బందోబస్తు

గొల్లపల్లి ప్రభాతవార్త :



రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల లో భాగంగా ఐదవ రోజు సోమవారం రథోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ పూజారులు అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అశేష జనవాహిని మధ్య రథోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం నుంచే తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. చట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని రథోత్సవాన్ని తిలకించారు. ఆంజనేయస్వామి మాలధారణ స్వాములు, గ్రామస్తులు, ఇతరులు రథాన్ని లాగుతూ రథాన్ని గ్రామంలోని వీధుల గుండా ఊరేగించారు మహిళలు రథం వెంట మంగళహారతులతో తరలివచ్చారు గ్రామస్తులు హారతులు పడుతూ కొబ్బరికాయలు కొట్టి భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకున్నారుజిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చారు. సోమవారం రంజాన్ కూడా కావడంతో గ్రామం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు సింగారపు కొమరయ్య, సభ్యులు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు

# ఘనంగా రంజాన్ వేడుకలు

నరసింహుల పేట, ప్రభాతవార్త

మండలంలో రంజాన్ వేడుకను ముస్లింలు ఘనంగా నిర్వహించారు రంజాన్ వేడుకలు సందర్భంగా నరసింహుల పేట కొమ్మలమంచ రామన్నగూడెం పడమటి గూడెం జయపురం గ్రామాలలో ఆయా మసీదులో కులమత మత పెద్ద ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# వేములవాడలో ఘనంగా రంజాన్ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.





ముస్లింల పవిత్రమైన పండగ రంజాన్ వేడుకలు వేములవాడ పట్టణంలో సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని బైపాస్ రోడ్డు వద్ద ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మొహమ్మదియా మసీద్ ఇమామ్ మౌలానా సద్దాం రంజాన్ సందేశాన్ని జనాలకు వినిపించి, అందులోని మంచి విషయాలను వెల్లడించారు. ప్రతి వ్యక్తి దాన గునం కలిగి ఉండాలని, తనకున్న దాంట్లో దానం చేయడమే గొప్ప లక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. సందేశం అనంతరం జామే మసీద్ ఇమామ్ ఖుద్బా చదివి వినిపించారు. ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఈద్గాలో ఉన్న ఖబరస్తాన్‌లోని తమ పితురుల సమాధుల వద్దకు వెళ్లి నివాళి అర్పించారు.



### రంజాన్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. స్నేహం, కరుణ, క్షమ, క్రమశిక్షణ, దయాగుణాలకు ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదినం మానవాళిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడుతోందని అన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఇదిలా ఉంటే ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు ఆత్మీయంగా పలుకరించి, పండగ శుభాకాంక్షలు తెలిపారు.

### ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈద్గా వద్దకు చేరుకున్న నాయకులకు, ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులకు అలాయిబలాయి చేసుకొని ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరుల పవిత్ర పండగ ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ఈద్గా వేడుకల వద్ద ఏర్పాట్లు భేషుగ్గా ఉన్నాయని పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అక్రం అలీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు నిర్వహించిన ఎఎస్‌పి శేషాద్రిని రెడ్డి, పట్టణ సిఐ వీరప్రసాద్, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అక్రం, సెక్రటరీ షాహిద్ పాషా, మత పెద్దలు షేక్ ఇమామ్, నవాబ్ ఖాన్, సర్వర్ పాషా, బషీర్ బాయ్, అబ్దుల్ రజాక్, అంజత్ పాషా, బాబున్, పీర్ మహమ్మద్, అహ్మద్ పాషా, అజ్మత్ అలీ, ఇంతియాజ్, సాబీర్‌లతోపాటు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు ఆఫ్‌లైన్‌లో స్వీకరించాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించిన డిప్యూటీ సీఎం
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:






ఆఫ్‌లైన్‌లో కూడా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో రాజీవ్ యువ వికాసంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ శాంతి కుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద సర్వర్ పని చేయని పక్షంలో ఆఫ్ లైన్ దరఖాస్తులు స్వీకరించి ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో ఆన్ లైన్ దరఖాస్తు నమోదు చేయాలని డిప్యూటీ సిఎం తెలిపారు. ఈ పథకం మానిటరింగ్ కోసం ప్రత్యేకంగా ఒక ఐఎఎస్ అధికారి ప్రత్యేకంగా నియమించాలని డిప్యూటీ సీఎం సీఎస్ కు సూచించారు. ఎస్సి, ఎస్టీ ,బీసి, మైనార్టీ దరఖాస్తులు పరిశీలించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2018 లో ఎస్సి, ఎస్టి కార్పోరేషన్ క్రింద దరఖాస్తు చేసుకున్న కొందరికి యూనిట్ మంజూరైనప్పటికి సబ్సిడి విడుదల కాలేదని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకొని సబ్సిడీ మంజూరు కాని దరఖాస్తులను తిరస్కరించి వారు నేడు మరో సారి దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పాత దరఖాస్తుల స్వీకరణకు చేపట్టిన చర్యలను డిప్యూటీ సీఎం కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బిసి అభివృద్ధి రంగా రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ రవి కుమార్ బవినోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి

### - రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి దిశగా సాగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశానికి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని ఈద్గా వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేశారని, రంజాన్ పండగ దానం, సేవా స్ఫూర్తి వంటి అత్యున్నత విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. త్యాగం, కరుణ, శాంతి, ప్రేమ, సామరస్యాన్ని చాటే రంజాన్ పండుగను క్రమశిక్షణతో, ప్రశాంతంగా జరుపుకోవాలని



పిలుపునిచ్చారు. ముస్లిం సమాజ అభివృద్ధికి కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సంక్షేమం

- పేద ప్రజల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం
- కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రాష్ట్రం అభివృద్ధి
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి సంక్షేమం నిరంతర ప్రక్రియ జరుగుతుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో సోమవారం జగిత్యాల పట్టణానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 29 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల డబల్ బెడ్ రూం ఇండ్ల కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో 35 కోట్లను మంజూరు చేసి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది.5 వేల ఇండ్లు దాదాపు 20 వేల మంది ప్రజలు నూకపల్లి ఇందిరమ్మ కాలానికి వెళ్తారు..నూకపల్లి ఇందిరమ్మ కాలనినీ జగిత్యాల కలపడం కోసంక్యాబినెట్ ఆమోదం, అసెంబ్లీ ఆమోదం,గవర్నర్ ఆమోదం కూడా తెలపడం జరిగిందని అన్నారు.జగిత్యాల పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం 350 కోట్లఅంచనాతో అధికారుల ప్రక్రియ దాదాపు పూర్తి అయింది అని,వచ్చే నెల 4న ఉన్నత అధికారులతో డిల్లీ లో సమావేశం ఉందని తాను ప్రత్యక్షంగా హాజరు అవుతున్నా అని అన్నారు.జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి గారితో కలిసి పనిచేసి నిరంతరం కృషి చేస్తా..జిల్లా కేంద్రం లో క్రిటికల్ కేర్ యూనిట్ సైతం త్వరలోనే ప్రారంభం కానుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం హయం లో అభివృద్ధి సంక్షేమం రెండు ప్రధాన అంశాలు.ఉచిత విద్యుత్,500 గ్యాస్ సరఫరా,సన్న బియ్యం,ఇందిరా క్రాంతి భవనం,రుణాలు,రాజీవ్ యువ వికాసం,ఇందిరమ్మ ఇళ్లు,ఉపాధి ఇలా అనేక కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్,గోలి శ్రీనివాస్,క్యాదాసు నాగయ్య,బాలే శంకర్, తాజా మాజీకౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజన్ పండుగ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా కేంద్రంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రార్థన నిర్వహించి ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జగిత్యాల పట్టణ మంచి నీళ్ల బావి ఈద్గా వద్ద, ఖిల్లా జగిత్యాల లో ముస్లిం మైనార్టీ సోదరులను ఆలింగనం చేసుకుని పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ , మాజీ జెడ్పి చైర్మన్ దావసంత సురేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్, పలువురు నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, ఆడు వాల జ్యోతి లక్ష్మణ్,గోలి శ్రీనివాస్, కృదసు నాగయ్యా,బాలే శంకర్,పంబాల రాంకుమార్,దుమాల రాజ్ కుమార్,శరత్ రావు,మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.